



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 49 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం | 27 | అక్టోబర్ | 2024 | పేజీలు : 12 | వెల : 2/-


## ఎన్నికల వేళ
# రంగంలోకి ధోనీ

**అనూహ్య నిర్ణయం..!!**



జార్ఖండ్ : ఎన్నికల వేళ కీలక నియామకం జరిగింది. మాజీ ఇండియన్ క్రికెట్ టీం కెప్టెన్ ధోనీ కీలక బాధ్యతలు స్వీకరించారు. ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల సంఘం నిర్వహించే ప్రచారం లో ధోనీ బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించనున్నారు. ఈ మేరకు ఎన్నికల అధికారుల అభ్యర్ధనకు ధోనీ అంగీకారం తెలిపారు. ఎన్నికల పై ఓటర్లలో అవగాహన పెంచటం తో పాటుగా భారీ పోలింగ్ దిశగా ధోనీ కృషి చేస్తారని ఎన్నికల అధికారులు వెల్లడించారు. రంగంలోకి ధోనీ జార్ఖండ్ ఎన్నికల అంబాసిడర్ గా క్రికెటర్ ధోనీ నియమితులయ్యారు. ధోనీ స్వరాష్ట్రం జార్ఖండ్ క్రికెట్‌లో అడుగు పెట్టిన తొలి రోజుల్లో జార్ఖండ్ డైనమైట్ గా ధోనీని పిలిచేవారు. ఇప్పుడు జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అక్కడ ఓటర్లలో అవగాహన కోసం ధోనీ సేవలు వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఇందు

మిగతా 2లో

## మహారాష్ట్రలో ఎంవిఎకు
# ఆప్ ప్రచారం

**జార్ఖండ్ జెఎంఎంకు మద్దతు**



**న్యూఢిల్లీ :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకూడదని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నిర్ణయించింది. మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) తరపున ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం చేయనున్నారు. ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన (యుబిటి), శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి ఎస్‌పి, కాంగ్రెస్‌తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) తరపున కేజ్రీవాల్ ప్రచారం చేస్తారని ఆప్ నేత, రాజ్యసభ ఎంపీ సంజరు సింగ్ శనివారం తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో హేమంత్ సోరెన్ నేతృత్వంలోని అధికార జార?ండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) తరపున కూడా కేజ్రీవాల్ ప్రచారం చేస్తారని చెప్పారు.

**కేజ్రీవాల్ హత్యకు కుట్ర :** ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను అంతమొందించేందుకు కుట్ర జరుగుతోందని ఆమ్‌ఆద్మీ పార్టీ

మిగతా 2లో

# జార్ఖండ్ కూడా బీజేపీదేనా ?



**జార్ఖండ్ :** జార్ఖండ్ రాష్ట్రంలో పాగా వేసేందుకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) దృష్టి సారించింది. గత ఎన్నికల్లో తృటిలో చేజారిన విజయాన్ని ఈసారి ఎలాగైనా చేజిక్కించుకోవాలని విశ్వప్రయత్నాలు చేసింది. అట్టడుగు స్థాయిలో ఉన్న పార్టీ కార్యకర్తలతో సన్నిహిత బంధాన్ని ఏర్పరచుకుంటూ


మిగతా 2లో

# కాంగ్రెస్‌లో పాజిటివ్ వేవ్




**ముంబై :** మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంటోంది. అన్ని పార్టీలు కదనరంగంలోకి దిగాయి. జోరుగా ప్రచారాన్ని కొనసాగిస్తోన్నాయి. శివసేన (ఏక్‌నాథ్ షిండే వర్గం)- భారతీయ భారతీయ జనతా పార్టీ- ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం), కాంగ్రెస్ పార్టీలు

మిగతా 2లో



# జనం తిరుగుబాటు చేయాలి

**టీడీపీ నేతల తీరుపై విసిగిపోయిన చంద్రబాబు !**

**జనంపై మోపిన భారం ఎంత?**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో గత వైసీపీ సర్కార్ హయాంలో ఇసుక, మద్యం అక్రమాలపై కూటమి పార్టీల నేతలు నిత్యం పోరాటాలు చేసేవారు. తాము అధికారంలోకి వస్తే ఇసుక, మద్యం అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామని చెప్పి ఓట్లు కూడా వేయించుకున్నారు. ఇప్పుడు తీరా అధికారంలోకి వచ్చాక అవే ఇసుక, మద్యం అక్రమాల్లో ఆయా పార్టీల నేతలే మునిగితేలుతున్నారు. ఈ విషయం ఎవరో చెప్పింది కాదు స్వయంగా సీఎం చంద్రబాబే తరచుగా చెప్తున్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం మద్యం, ఇసుక విధానాలను అమల్లోకి తెచ్చింది. వీటిని కచ్చితంగా అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అయితే అధికార పార్టీల నేతలే వీటికి తూట్లు పొడవడం మొదలుపెట్టేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వారు చేస్తున్న దందాలు ఏ స్థాయిలో ఉన్నాయంటే వీటిపై స్వయంగా సీఎం చంద్రబాబే జోక్యం చేసుకోవాల్సి వస్తోంది. వీరికి పదే పదే హెచ్చరికలు చేయాల్సి వస్తోంది. తాజాగా ఇవాళ మరోసారి సీఎం చంద్రబాబు ఇలాంటి హెచ్చరికలే చేశారు. ఇసుక వ్యవహారంలో ఎవరూ జోక్యం

మిగతా 2లో

## సరస్వతి పవర్ సంస్థ భూముల్లో
# అధికారుల సర్వే



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలతో సరస్వతి పవర్ సంస్థలో అటవి శాఖ అధికారులు సర్వే చేయడం మొదలుపెట్టారు. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు శనివారం దాచేపల్లి, మాచవరం మండలంలోని సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూములలో దాచేపల్లి డీఆర్వో

మిగతా 2లో

## బాబాయ్ కామెంట్స్‌పై
# షర్మిల కంతటడి

**జగన్‌పై తీవ్ర వ్యాఖ్యలు..!**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీలో అన్న వైఎస్ జగన్‌తో నెలకొన్న ఆస్తుల వివాదం విషయంలో విమర్శలు గుప్పిస్తున్న బాబాయ్ వైవీ సుబ్బారెడ్డిపై పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఇవాళ తీవ్ర విమర్శలు చేశారు. సుబ్బారెడ్డి

మిగతా 2లో

## జిల్లా అంతటా ఇసుక
# ఒకే తవ్వకపు ధర

**టన్ను కు 150 రూపాయల తగ్గింపు... స్టాక్ పాయింట్ వద్ద ఇసుక ధర 425/-**

**రీచ్ వద్ద 150గా తవ్వకపు ధరను నిర్ణయించిన జిల్లా కమిటీ**



**ఎటువంటి సీనరేజి లేదు : - జిల్లా కలెక్టర్ అంబేద్కర్**

విజయనగరం, విశ్వంవాయిస్ న్యూస్ ఇసుక తవ్వకపు ధర జిల్లా అంతటా ఒకేలా ఉండేలా జిల్లా కమిటీ నిర్ణయం తీసుకుంది. శనివారం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన ఇసుక సరఫరా

మిగతా 2లో

# విజయ్ కొత్త పార్టీ

**పవన్ కళ్యాణ్‌ను మరిపిస్తాడా..?**



చెన్నై : భారత దేశ రాజకీయాల్లో దక్షిణ భారత రాజకీయాలకు ప్రత్యేక స్థానం గుర్తింపు ఉంది. అందునా తమిళనాట రాజకీయాల గురించి వేరే చెప్పక్కర్లేదు. ఏ పార్టీ అయినా సరే తమిళ సంస్కృతి ఉట్టిపడేలా, తమిళ వాసన చెరిగిపోకుండా సిద్ధాంతాలను రూపొందిస్తుంది. ఇక తమిళ రాజకీయాలంటే మొదటగా గుర్తొచ్చేది పెరియార్, ఎంజీఆర్, కరుణానిధి, జయలలిత. ప్రస్తుతం డీఎంకే అన్నాడీఎంకే పార్టీల హవానే తమిళనాడులో కొనసాగుతోంది. కరుణానిధి, జయలలితల

మిగతా 2లో




(మొదటిపేజీ తరువాయి)

## జార్ఖండ్ కూడా బీజేపీదేనా ?

స్థానికంగా బలంగా మారుతోంది. కార్యకర్తలతో విస్తృత సమావేశాలు నిర్వహిస్తూ పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేస్తోంది. ఇదే సమయంలో ఇండియా కూటమికి వ్యతిరేకంగా స్థానిక పార్టీలతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. ఆల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్,జనతాదళ్ యునైటెడ్‌తో వంటి పార్టీలతో బీజేపీ కలిసి పోటీ చేస్తోంది. ముఖ్యంగా ఏజేఎస్‌యూతో పొత్తు పెట్టుకోవడం ద్వారా గత ఎన్నికల్లో బీజేపీ కోల్పోయిన గిరిజన ఓట్లను తిరిగి చేజిక్కించుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాంతీయ పార్టీలతో పాలుపంచుకోవడం ద్వారా, బీజేపీ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తోన్నట్టు కనిపిస్తోంది. సీట్ల భాగస్వామ్య ఏర్పాట్లపైతో ముందస్తు చర్చలు ప్రాంతీయ గుర్తింపు రాజకీయాలను స్వీకరించడం ద్వారా తన స్థానాన్ని పదిలపరచుకోవాలనే బీజేపీ ఉద్దేశం ఏంటో అందరికి అర్థం అయింది.చంపై సోరెన్ మరియు గీతా కోడా వంటి ప్రభావవంతమైన గిరిజన వ్యక్తులను బీజేపీలోకి స్వాగతించడం ద్వారా ఆ ప్రాంత ఓట్లను కొలగొట్టేలని ప్రణాళికలు రచిస్తోంది. మరోవైపు, అధికార జేవీవీ పార్టీ అంతర్గత విభేదాలతో సతమతం అవుతోంది. పార్టీ ఫిరాయింపులు జేవీవీ నాయకత్వాన్ని బలహీనపరచడమే కాకుండా ప్రజలకు దూరం అయ్యేలా చేస్తోంది. అవినీతి ఆరోపణలు, హామీలు అమలు కాకపోవడంతో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ పరిపాలనపై అసంతృప్తి వ్యక్తం అవుతోంది. జార్ఖండ్‌లో ఎన్నికల పోరు వేడెక్కుతున్న కొద్దీ, బీజేపీ వ్యూహాత్మక కార్యక్రమాలు, కీలక పొత్తుల నుండి గిరిజన సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వడం వరకు ప్రత్యేక పోటీ ప్రయోజనాన్ని అందిస్తున్నాయి.ఓటర్లలో పెరుగుతున్న అధికార వ్యతిరేక సెంటిమెంట్‌ను పరిష్కరించడం వంటి కష్టమైన పనిని జేవీవీ ఎదుర్కొంటుంది. రాబోయే ఎన్నికల ఫలితం యొక్క బహుముఖ వ్యూహం యొక్క ప్రభావం జేవీవీ దాని బలహీనతలను తగ్గించి, ఓటర్లతో మళ్లీ కనెక్ట్ అయ్యే సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది.

## కాంగ్రెస్‌లో పాజిటివ్ వేవ్

దశలవారీగా అభ్యర్థుల జాబితాను విడుదల చేశాయి. తాజాగా మరో విడతలో కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. మొత్తం 23 మందితో కూడిన లిస్ట్ ఇది. 23 నియోజకవర్గాల్లో అభ్యర్థలను ఖరారు చేసింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కొద్దిసేపటి కిందటే దీన్ని విడుదల చేశారు. భుసావల్ (ఎస్సీ రిజర్వ్)- డాక్టర్ రాజేష్ తుకారాం మన్వత్‌కర్, జల్గామ్- డాక్టర్ స్వాతి సందీప్ వరెకర్, అకోట్- మహేష్ గంగణె, వార్ధా- శేఖర్ ప్రమోద్ బాబు షిండే, సావనెర్- అనూజ సునీల్ కేదార్, నాగ్‌పూర్ సౌత్- గిరీష్ కృష్ణారావ్ పాండవ్, కమ్టీ- సురేష్ యాదవ్ రావ్ భోయర్, భండారా (ఎస్సీ రిజర్వ్)- పూజా గణేష్ థావ్‌కర్ పోటీలో నిలిచారు. అర్జునీ-మోర్గావ్ (ఎస్సీ రిజర్వ్)- దిలీప్ వామన్ బన్సోడ్, అమ్‌గావ్ (ఎస్టీ రిజర్వ్)- రాజ్‌కుమార్ లోతుజి పూరం, రలేగావ్- ప్రొఫెసర్ వసంత్ చిందుజీ పుర్కే, యావత్మల్- అనిల్ అలియాస్ బాలాసాహెబ్ శంకర్ రావ్ మంగుల్కర్, అర్ణి (ఎస్టీ రిజర్వ్)- జితేంద్ర శివాజీ రావ్ మోఘె, ఉమర్‌ఖేడ్ (ఎస్సీ రిజర్వ్)- సాహెబ్‌రావ్ దత్తారావ్ కాంబ్లేలకు టికెట్ ఖరారైంది. ఔరంగాబాద్ ఈస్ట్- మధుకర్ కృష్ణారావ్ దేశ్‌ముఖ్, వసై- విజయ్ గోవింద్ పాటిల్, కండీవలి ఈస్ట్- కాలు బధేలియా, ఛార్కోప్- యశ్వంత్ జయప్రకాష్ సింగ్, సియాన్ కోలీవాడా- గణేష్ కుమార్ యాదవ్, షిరంపూర్ (ఎస్సీ రిజర్వ్)- హేమంత్ ఒగలె, నిలంగ- అభయ్ కుమార్ సతీష్ రావ్ సాలుంకే, షిరోల్- గణ్‌పత్ రావ్ అప్పాసాహెబ్ పాటిల్ బరిలో దిగారు. 288 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న మహారాష్ట్రలో నవంబర్ 20వ తేదీన పోలింగ్ షెడ్యూల్ అయింది. ఒకే విడతలో ఈ ప్రక్రియ పూర్తవుతుంది. అదే నెల 23వ తేదీన ఓట్లను లెక్కిస్తారు. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలతో కలిపి అదే రోజున కౌంటింగ్ నిర్వహించనుంది ఈసీ. ఈ రెండు రాష్ట్రాల్లో ఎవరు అధికారంలోకి వస్తారనేది తేలేది అప్పుడే. ఈ ఎన్నికల కోసం ఈ నెల 22వ తేదీన నామినేషన్ల ప్రక్రియ ఆరంభమౌతుంది. 29వ తేదీ వరకు కొనసాగుతుంది. 30వ తేదీన నామినేషన్లను స్క్రూటినీ చేస్తారు. వాటిని ఉపసంహరించుకోవడానికి ఈసీ ఇచ్చిన గడువు నవంబర్ 4. 20వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

## రంగంలోకి ధోనీ

కోసం ఈ మేరకు నిర్ణయం జరిగింది. ఇక, ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటమి మధ్య ద్విముఖ పోరు జరగనుంది. 2019లో పోగొట్టుకున్న అధికారాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రయత్నిస్తోంది. కూటముల సమరం జార?ండ్ లో తిరిగి అధికారాన్ని నిలబెట్టుకోవాలని జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం)- కాంగ్రెస్ కూటమి హెూరాహెూరీగా పోరాడేందుకు సిద్ధమైంది. అయితే ఇండియా కూటమి లక్ష్యంగా బీజేపీ తమ ప్రచార అస్త్రాలను ఖరారు చేసింది. అందులో భాగంగా బంగ్లాదేశీల చొరబాటు, అవినీతి అంశాలే ఎజెండాగా ఇప్పటికే రాష్ట్రంలో బీజేపీ ప్రచారం ప్రారంభించింది. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా రాష్ట్రంలో పర్యటించారు. ఇక,మనీ లాండరింగ్ కేసులో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అరెస్టునూ ఎన్డీఏ కూటమి ప్రస్తావిస్తోంది. మరోవైపు, సంక్షేమ పథకాలను ఇండియా కూటమి నమ్ముకుంది. సీఎం హేమంత్ సోరెన్ అరెస్టును రాజకీయ ప్రేరేపిత చర్యగా జేఎంఎం ఆరోపిస్తోంది. రెండు విడతల్లో జార?ండ్ అసెంబ్లీలో 81 స్థానాలు ఉన్నాయి. ఎన్నికల సంఘం ఇక్కడ రెండు విడతల్లో ఎన్నికల నిర్వహణకు నిర్ణయించింది. తొలి విడతలో 43 స్థానాలకు నవంబర్ 13న ఎన్నికలు జరగనుండగా.. మిగిలిని 38 స్థానాలకు నవంబర్ 20న ఎన్నికలు ఉంటాయి. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టి.. ఫలితాలు వెల్లడిస్తారు.

## ఆప్ ప్రచారం

ఆరోపించింది. పశ్చిమ ఢిల్లీలోని వికాస్‌పురిలో పాదయాత్ర నిర్వహిస్తున్న కేజ్రీవాల్‌పై దాడిని ప్రస్తావిస్తూ దీని వెనుక బిజెపి హస్తమున్నదని ఆప్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేజ్రీవాల్‌కు ఏం జరిగినా బిజెపియే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కేజ్రీవాల్‌పై బిజెపి గూండాలు దాడి చేశారని ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ శనివారం విలేకరులకు తెలిపారు. ఈ ఘటనలో పోలీసుల ప్రమేయాన్ని చూస్తుంటే కేజ్రీవాల్‌ను హత్య చేసేందుకు తీవ్రమైన కుట్రే జరిగిందని స్పష్టమవుతోందని ఆయన చెప్పారు. కేజ్రీవాల్ జీవితానికి బిజెపి శత్రువుగా మారిందని విమర్శించారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఉంటే దాడి ఘటన జరిగి ఉండేది కాదని, దాడికి పాల్పడిన దుండగులు బిజెపి యువజన విభాగానికి చెందిన వారని తమకు తెలిసిందని అన్నారు. ఘటనపై పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని విలేకరులు ప్రశ్నించగా, దర్యాప్తు జరపాల్సిన బాధ్యత పోలీసులదేనని సంజయ్ సింగ్ చెప్పారు.

## జనం తిరుగుబాటు

చేసుకోవద్దంటూ సొంత పార్టీ నేతల్ని చంద్రబాబు హెచ్చరించారు. ఎవరైనా ఇసుక దందా చేస్తే జనం తిరుగుబాటు చేయాలంటూ ఓ సలహా కూడా ఇచ్చారు. మద్యం కూడా ఎమ్మార్పీ ధరలకే అమ్మాలన్నారు. మద్యం, ఇసుక విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, రూపాయి కూడా అవినీతి జరగడానికి వీల్లేదని మరోసారి తేల్చిచెప్పేశారు.అంతే కాదు గీత దాటితే ఎవ్వరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు.

**జనంపై మోపిన భారం ఎంత? :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ప్రస్తుతం కడప జిల్లాలో పర్యటిస్తోన్నారు. కడపలో పార్టీ నాయకులతో సమావేశం అయ్యారు. ఉమ్మడి కడప జిల్లాలో బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంపై చర్చించారు. ఉమ్మడి కడప, కర్నూలు జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ నియమితులైన తరువాత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లాకు రావడం ఇదే తొలిసారి. వైఎస్ఆర్సీపీకి చెందిన స్థానిక లోక్‌సభ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి, నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలు, ఇతర నాయకులు ఇందులో పాల్గొన్నారు. పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తోన్నామని పెద్దిరెడ్డి తెలిపారు. సమర్థులైన వారికి పదవులను ఇస్తామని పేర్కొన్నారు. 2029లో మళ్లీ అధికారంలోకి రావడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తోన్నామని, తమ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటామని అన్నారు. నియోజకవర్గాల ఇన్‌ఛార్జీ సూచనలకు అనుగుణంగా జిల్లా స్థాయి కమిటీలు వేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని పెద్దిరెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతోందని, అందుకే ప్రజల దృష్టిని మళ్లించడానికి డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర తీసిందని ఆరోపించారు. 6,000 కోట్ల రూపాయలకు పైగా విద్యుత్ ఛార్జీల భారాన్ని చంద్రబాబు జనంపై మోపారని పెద్దిరెడ్డి ఆరోపించారు. జగన్ తప్పిదాల వల్లే విద్యుత్ ఛార్జీలు పెరుగుతున్నాయనే డైవర్షన్ పాలిటిక్స్‌ను అనుసరిస్తోన్నారంటూ మండిపడ్డారు. విజయవాడలో వరదలు సైతం జగన్ వల్లే సంభవించాయంటూ అభూత కల్పనలు సృష్టిస్తోన్నారంటూ ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చంద్రబాబు విస్మరించారని, సంక్షేమం, అభివృద్ధిని గాలికి వదిలేశారని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. జగన్- చంద్రబాబు పరిపాలనలో ఉన్న తేడాలను ఇప్పటికే ప్రజలు గమనించారని, 2029 నాటి ఎన్నికల్లో కూటమికి బుద్ధి చెబుతారని అన్నారు. వ్యవసాయ బీమా ప్రీమియం మొత్తాన్ని చంద్రబాబు ప్రభుత్వం రైతుల మీదే పెట్టిందని, వ్యవసాయం దండగ అంటూ చెప్పిన వ్యక్తి రైతులను ఏలా ఆదుకుంటాడనుకున్నారని ప్రశ్నించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధినేత్రి వైఎస్ షర్మిల వైఖరిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తప్పుపట్టారు. చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్ట్‌ను షర్మిల చదువుతున్నారని ఎద్దేవా చేశారు.

## సరస్వతి పవర్ సంస్థ భూముల్లో

ఆధ్వర్యంలో అటవి శాఖ అధికారులు, సిబ్బంది సర్వే చేస్తున్నారు. సరస్వతి పవర్ సంస్థ భూముల వ్యవహారంలో సర్వే చెయ్యాలని ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యావరణ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డీసీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు అటవిశాఖ అధికారులు శనివారం రంగంలోకి దిగారు. సరస్వతి పవర్ సంస్థకు ఉన్న సుమారు 1,515 ఎకరాల భూముల్లో వాగులు, వంకలు, కొండ భూములు, ప్రకృతి సంపద భూములు ఏమైనా ఉన్నాయేమో సర్వే చేసి నివేదిక ఇవ్వాలని పవన్ కల్యాణ్ అటవీశాఖ, పర్యావరణ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సరస్వతి పవర్ సంస్థ భూముల్లో ప్రకృతి సంపద, ప్రభుత్వ భూములు ఉన్నాయా అంటూ అటవీశాఖ అధికారుల క్షుణ్ణంగా సర్వే మొదలుపెట్టారు. సరస్వతి పవర్ సంస్థ భూముల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండలు ఉంటే ఆ సంస్థకి పర్యావరణ శాఖ ఎలా అనుమతులు ఇచ్చింది, ఆ శాఖ అధికారుల మీద ఎవరైనా ఒత్తిడి తెచ్చారా ? అంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివరాలు సేకరిస్తుంది. మొత్తం మీద సరస్వతి పవర్ సంస్థ భూముల్లో అటవీశాఖ అధికారులు సర్వే చేయడం హాట్ టాపిక్ అయింది. సరస్వతి పవర్ సంస్థ భూముల్లో ప్రకృతి సంపద, ప్రభుత్వ భూములు ఉన్నాయని తెలిస్తే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎలా స్పందిస్తారు ? అనే విషయంలో చర్చ మొదలైయ్యింది. అటవి శాఖ అధికారులు నివేదిక ఎప్పుడు ఇస్తారా ? అంటూ తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## షర్మిల కంతటడి

జగన్ మోచేతి నీళ్ళు తాగే మనిషని, ఆయన జగన్ పక్కనే ఉన్నారని, జగన్ ఇచ్చిన పదవులు అనుభవిస్తున్నారు, కాబట్టే అలా మాట్లాడుతున్నారన్నారు. సుబ్బారెడ్డి రాజకీయంగా లబ్ది పొందితే, ఆయన కొడుకు జగన్ హయాంలో ఆర్థికంగా లబ్దిపొందారన్నారు. సుబ్బారెడ్డే కాదని, సాయిరెడ్డి కూడా ఇలాగే మాట్లాడవచ్చని షర్మిల తెలిపారు. సాయిరెడ్డి వాళ్ల టీమ్ లోనే ఉన్నారని, వాళ్ల మోచేతి కిందే ఉన్నారని, ఆయన కూడా ఇలాగే మాట్లాడినా ఆశ్చర్యం లేదన్నారు. సుబ్బారెడ్డి, సాయిరెడ్డి జగన్ పక్షాన ఉన్నారని తెలిసినా వాళ్ల పేర్లు పెట్టి తాను జగన్ కు లేఖ రాశానన్నారు. వాళ్లలో ఏమైనా నిజాయితీ మిగిలి ఉందేమో చూద్దామని అలా రాశానన్నారు. వీళ్ళందరికీ వైఎస్ఆర్ తెలుసు, ఆయన మనోభావాలు కూడా తెలుసన్నారు. "కేవీపీ చేతిలో వైఎస్ లెక్కల చిట్టా- జగన్, షర్మిల లో ఎవరివైపు..!!" తాను చెప్పున్నది నిజమని ప్రమాణం చేయగలనని, సుబ్బారెడ్డి కూడా ప్రమాణం చేయాలని షర్మిల కోరారు. వైఎస్ఆర్ బిడ్డ తన బిడ్డల మీద ప్రమాణం చేసి చెప్తుందన్నారు. వైఎస్ఆర్ ఉన్నప్పుడు భారతి,సాక్షి సిమెంట్స్ లో నలుగురు చిన్న బిడ్డలకు సమాన వాట ఉండాలన్నారని, ఇది ప్రమాణంగా చెప్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట ఏమైందని జగన్ అన్నను అడిగానని, జగన్ నాన్నకు మాట ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. ఈ లోకంలో నీ తరువాత పాప మేలుకోరేది నేనే అని జగన్ చెప్పాడన్నారు. డోంట్ వర్రీ డాడ్ అన్నాడన్నారు. ఇది నిజం అని తన బిడ్డల మీద ప్రమాణం చేసి చెప్తానన్నారు. వైవీ సుబ్బారెడ్డి కూడా తన బిడ్డల మీద ప్రమాణం చేసి చెప్పాలన్నారు. లేదా జగన్ మోహన్ రెడ్డి ప్రమాణం చేసి చెప్పాలన్నారు.సాక్షి కి, భారతి సిమెంట్స్ కి వాళ్ల పేర్లు పెట్టుకున్నారని సుబ్బారెడ్డి అంటున్నాడని,అందుకే ఆ ఆస్తులు వాళ్లవేనట అని షర్మిల వ్యంగాస్త్రాలు సంధించారు. అందులో నాకు హక్కు లేదట అన్నారు. జగన్ సొంతగా సంపాదించాడట, ఆరోజు వాళ్ళ పేర్లు పెట్టుకుంటే తాను అభ్యంతరం చెప్పలేదని గుర్తుచేసారు. పేర్లతో ఏముంది అనుకున్నానని, అన్న ముచ్చట పడ్డాడు అనుకున్నానని తెలిపారు. వాళ్ళ పేర్లతో ఆస్తులు ఉంటే...నిజంగా వాళ్లవి అవుతాయా అని నిలదీశారు.

## ఒకే తవ్వకపు ధర


జిల్లా స్థాయి సమావేశం జరిగింది. స్టాక్ పాయింట్ వద్ద ఇసుక తవ్వకపు ధర టన్ను కు 425/-గానూ నేరుగా రీచ్ వద్ద తీసుకునే వారికి 150 రూపాయలు గానూ ధరను నిర్ణయించారు. దీనికి ఎటువంటి సీనరేజి లేదని, రవాణా ఛార్జీలను మాత్రమే లబ్ధిదారులు చెల్లించుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొత్త విధానం లో జిల్లాలో ఇసుక పై టన్ను కు 150 రూపాయలను తగ్గించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. బొబ్బిలి, కొత్తవలస, డెంకాడ వద్ద ఉన్న స్టాక్ పాయింట్ల వద్ద సిసి కెమెరా లను ఏర్పాటు చేసి వాటిని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు కనెక్ట్ చేయాలని ఆదేశించారు. తూనిక యంత్రాల వద్ద గట్టి న్8ఘ ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో జె.సి సేతు మాధవన్, చీపురుపల్లి, బొబ్బిలి ఆర్.డి.ఓ లు, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ సరితా, రవాణా ఉప కమీషనర్ మణి కుమార్, మైన్స్ డి డి మోహన్ రావు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## విజయ్ కొత్త పార్టీ

మరణాంతరం ఆ లోటును పూడ్చే నాయకుడు లేదా నాయకురాలు ఆ రాష్ట్రంలో ఉద్భవించలేదు. తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కొత్త పార్టీ పెట్టాలని భావించినప్పటికీ కొన్ని కారణాల చేత ఆయన ఆ ఆలోచన విరమించుకున్నారు. ఇక యూనివర్శల్ స్టార్ కమల్ హాసన్ పార్టీని పెట్టినప్పటికీ పెద్దగా ఆదరణ లేదా ప్రజామద్దతు లభించలేదు. ఇక తాజాగా మరో సూపర్ స్టార్ విజయ్ కొత్త పార్టీతో ప్రజల ముందుకు వస్తున్నారు. మరి విజయ్ ఆ గ్యాప్‌ను ఫిల్ చేయగలరా...? తమిళనాడు రాజకీయాలు చాలా ఆసక్తికరంగా ఉంటాయి. ఇప్పటి వరకు చాలామందికి తెలిసింది అక్కడి రెండు పార్టీలు మాత్రమే. ఒకటి డీఎంకే మరొకటి అన్నా డీఎంకే. ఇక అప్పుడప్పుడు కొన్ని పార్టీలు వచ్చినప్పటికీ అవి ఎక్కువ కాలం ఈ రెండు పార్టీల బలం ముందర నిలబడలేకపోయాయి. కొన్ని పార్టీలు అయితే ఆదిలోనే మమ అనిపించేశాయి. ఇక తమిళనాడులో మరో పార్టీ రాబోతోంది. సూపర్ స్టార్ విజయ్ నేతృత్వంలో తమిళగ వెట్రి కళగం పార్టీ 27 అక్టోబర్ 2024 అధికారికంగా ప్రజల ముందుకు వస్తుంది. విల్లుపురం జిల్లా విక్రవండిలో విజయ్ తన పార్టీ అధికారిక జెండాను ఆవిష్కరిస్తారు. జయలలిత కరుణానిధి మరణంతో ఏర్పడ్డ రాజకీయ శూన్యతను నింపేందుకు విజయ్ తన కొత్త పార్టీతో ప్రజాశీర్వాదం పొందేందుకు సిద్ధం అవుతున్నారు. 3 లక్షలకు పైగా హాజరు.. ఇక చాలా గ్రాండ్‌గా లాంఛ్ చేస్తున్న ఈ కార్యక్రమానికి ఇటు విజయ్ అభిమానులు, అటు సామాన్య ప్రజలతో కలిపి దాదాపుగా 3 లక్షల మంది హాజరవుతారని సమాచారం. తమిళనాడు నుంచే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన ఆంధ్ర, కర్నాటక నుంచి కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రానున్నట్లు తెలుస్తోంది. రజినీకాంత్ కొత్తపార్టీ వార్తతో ఉత్సాహంతో ఉల్లాసంతో ఎగిరి గంతేసిన అభిమానులు, పార్టీ పెట్టాలన్న ఆలోచనను విరమించుకోవడంతో చాలా నిరుత్సాహపడ్డారు. కొత్త పార్టీతో తమిళనాడు రాజకీయాలు సరికొత్త రూపును సంతరించుకుంటాయని ఆశపడి భంగపడ్డారు. అయితే విజయ్ ప్రారంభించనున్న టీవీకే పార్టీతో తమిళ ప్రజలు మరోసారి రాజకీయాల్లో కొత్తదనాన్ని కోరుకుంటున్నారు. 2026లో జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు విజయ్ రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. ఇక పార్టీని అధికారికంగా ప్రారంభించబోయే విక్రవండిలో ఎటు చూసినా విజయ్ బ్యానర్లే కనిపిస్తున్నాయి.ఇప్పటికే ఆ సభను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 60వేల కుర్చీలు, వాహనాల పార్కింగ్‌కు విశాలమైన స్థలంను ఏర్పాటు చేశారు. పార్టీలోని ముఖ్యులు విశ్రాంతి తీసుకునేందుకు కారావాన్లను సైతం ఏర్పాటు చేశారు. ఇదంతా చూస్తుంటే అనుకుంటున్న 3 లక్షల కంటే ఎక్కువ మందే ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలుస్తోంది. ఇక పార్టీ ప్రారంభానికి ముందు విజయ్ తన అభిమానులకు, ప్రజలకు ఒక విజ్ఞప్తి చేశారు. జరగబోయే కార్యక్రమంను అత్యంత క్రమ శిక్షణతో ఉండి సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరం భాగస్వాములమవుతామని ప్రతిజ్ఞ తీసుకోవాలని కోరారు. 2026 ఎన్నికల నాటికి తొలి అడుగు పడాలని పిలుపునిచ్చారు. " హీరో విజయ్‌ను గుడ్డిగా నమ్మాను - త్రిష" ఎన్నో లెక్కలు..అంచనాలతో.. రాజకీయాల్లోకి రావాలన్న విజయ్ ఆలోచన ఒక్క రాత్రిలో చేసింది. తాను ఎన్నో లెక్కలు అంచనాలు, ఆలోచనలు చేసి కొత్త పార్టీ పెట్టాలనే నిర్ణయానికి వచ్చారు. కొన్ని దశాబ్దాలుగా తమిళనాడులో డీఎంకే ఏఐడీఎంకేల పాలనే సాగింది. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయ శక్తిగా టీవీకే ఎదగాలన్నది విజయ్ ఆకాంక్ష.అయితే విజయ్ అభిమానులు తప్పితే ఆ పార్టీలో ఇప్పటివరకైతే పేరుగాంచిన నాయకులు ఎవరూ కనిపించడం లేదు, చేరలేదు కూడా.ఇదిలా ఉంటే విజయ్ రాజకీయ అరంగేట్రం పెరియార్ భావాల కొనసాగింపుగానే డీఎంకే చూస్తోంది.రాష్ట్రంలో బీజేపీ ప్రభావాన్ని దెబ్బతీసేందుకు టీవీకే పార్టీ వస్తుందనే అభిప్రాయంతో ఉంది. ఇక ఈ ప్రారంభ సభను సక్సెస్ చేసేందుకు ఇటు గ్రామీణ ప్రాంతాలు అటు పట్టణ ప్రాంతాల నుంచి అభిమానులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. అంతేకాదు సామాన్య ప్రజలను కూడా వారితో తీసుకొస్తున్నారు. ఒక్క ఈ కార్యక్రమానికే రూ.50 కోట్లు కేటాయించినట్లు తెలుస్తోంది. అయితే ప్రజలు మాత్రం తమ సొంత ఖర్చులతో విజయ్ సభకు హాజరవుతున్నారని టీవీకే సీనియర్ నేత ఒకరు చెప్పుకొచ్చారు. ఇక ఈ కార్యక్రమంలో హైలైట్స్ గురించి చెప్పాలంటే పార్టీ జెండా ఆవిష్కరణ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ జెండాలో పసుపు, ఆకుపచ్చ, నీలం రంగులున్నాయి. సామాజిక న్యాయం,ఏకత్వం,అభివృద్ధిలకు సూచనగా ఈ రంగులు నిలుస్తున్నాయి.ఇక విజయ్ ఒక గంటపాటు ప్రసంగించనున్నారు. ఇందులో తమిళ ప్రాబల్యం, దేశభక్తి,సుస్థిరత అంశాలపై ఫోకస్ చేస్తారు.ద్రవిడ విలువలు, సమకాలీన సమస్యలు అంటే వాతావరణ అంశాల, విద్యా సంస్కరణలకు మధ్య టీవీకే పార్టీ ఒక వారధిలా నిలుస్తుందనే సంకేతాలు పంపనున్నారు. ద్రవిడ సిద్ధాంతాలు.. ఇక కామన్ సింబల్ కోసం టీవీకే పార్టీ ఇప్పటికే ఎన్నికల సంఘం వద్ద దరఖాస్తు చేసుకుంది. కామన్ సింబల్ దక్కాలంటే ఒక రాష్ట్రంలో ఉన్న నియోజకవర్గాల్లో కనీసం 5శాతం నియోజకవర్గాల్లో పార్టీ తమ అభ్యర్థులను నిలపాల్సి ఉంటుంది. టీవీకే పొలిటికల్ విజన్‌కు అనుగుణంగా, పార్టీ గుర్తును ఎంపిక చేసేందుకు విజయ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇక విజయ్ ప్రసంగించనున్న వేదికను పెరియార్, కె కామరాజు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కటౌట్లను ఉంచుతూ ద్రవిడ సిద్ధాంతాలను పాటిస్తూనే రాష్ట్రంలో సరికొత్త రాజకీయాలకు బాటలు వేస్తోందనే సంకేతాలు పంపుతున్నారు.

### టి.డి.పి.సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని

## ప్రారంభించిన దాడి రత్నాకర్



**అనకాపల్లి, విశ్వంవాయిస్ న్యూస్** సి.ఎం.తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు యువ నాయకుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రత్నాకర్ ఆధ్వర్యంలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. పార్టీ పూర్వ వైభవానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రత్నాకర్ అన్నారు. కొత్తగా సభ్యత్వం తీసుకున్న వారికి 5 లక్షలు వరకు భీమా సౌకర్యం కల్పిస్తున్న విషయాన్ని తెలియజేసారు.

### తల్లిదండ్రుల ప్రమేయం ఉంటే విద్యార్థుల

## చదువులు బాగుంటాయి

**మెగా పేరెంట్-టీచర్స్ సమావేశాలు విజయవంతం చేయాలి**

**ఏకలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్నం, అక్టోబర్ 26, విశ్వంవాయిస్ న్యూస్ :** తరగతి గదిలో చదివే ప్రతి విద్యార్థి పట్ల వారి తల్లిదండ్రుల ప్రమేయం తప్పక ఉండాలని, విద్యార్థి యొక్క చదువు, అలవాట్లు గమనించాలని ఇందు నిమిత్తం జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా పేరెంట్-టీచర్స్ సమావేశాలు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ విద్యాశాఖ అధికారులకు సూచించారు. నవంబర్ 14న జరుగు మెగా పేరెంట్-టీచర్స్ సమావేశం పై జిల్లా విద్యాశాఖ అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అపార్ ఐడి క్రియేట్ చేయాలని, ఆధార్ తో అనుసంధానం నిర్వహించాలని ఈ చర్యను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నవంబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కొరకు ఉపాధ్యాయులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, దీనికోసం ప్రతిరోజు తరగతి గదిలో ప్రార్థన సమయంలో విద్యార్థులకు వివరించాలని అన్నారు. ఈ మెగా పేరెంట్ టీచర్ సమావేశం కొరకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలను కూడా ప్రమేయం కల్పించాలని తెలిపారు. మెగా పేరెంట్ టీచర్ సమావేశం జరుగు రోజునకు ఉపాధ్యాయులు ముందుగానే పాఠశాల యొక్క సాధించిన విజయాలు, అకాడమిక్ వివరాలు, అడ్మిషన్లు మొదలగునవి సిద్ధం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు.

విద్యార్థుల తల్లితండ్రులకు అవగాహన కల్పించాలి:-

ప్రభుత్వ పాఠశాలలో ఆర్థికంగా వెనుకబడిన తల్లిదండ్రులు విద్యార్థులను చేర్పిస్తున్నారని, వారికి వారి పిల్లల చదువుల పట్ల సరైన అవగాహన లేనందున , ఈ సమావేశం ద్వారా పిల్లల చదువులు, వారి అలవాట్లు పట్ల ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం తరఫున జరుగుతున్న అన్ని కార్యక్రమాలను ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులకు వివరించాలని తెలిపారు.ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి యొక్క ప్రవర్తన, చెడు అలవాట్లు, పిల్లల యొక్క హాజరు తదితర విషయాలను గమనించాలని అన్నారు. అదేవిధంగా ఆధార్ అప్డేషన్ కొరకు విద్యార్థులకు ప్రత్యేకంగా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, ఉప విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు, పలువురు ప్రిన్సిపల్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం/ అక్టోబర్/27/2024

www.viswamvoice.com




## ఎటపాక తహశీల్దార్ సుబ్బారావును సన్మానించిన సిపిఐ నేతలు



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల మండల నూతన తహశీల్దారుగా కారం సుబ్బారావు తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ , మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు శనివారం తహశీల్దారు కారం సుబ్బారావును మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. అలాగే మండలంలో రెవెన్యూ సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తహశీల్దార్ సుబ్బారావు తెలిపారు.

## సేవా ఉత్సవంగా ఎమ్మెల్యే వాసు పుట్టినరోజు వేడుకలు

**13,14 డివిజన్లో మహిళలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, టిడిపి నేతల చీరలు పంపిణీ**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) పుట్టినరోజు వేడుకలను శనివారం అభిమానులు సేవా ఉత్సవంగా నిర్వహించారు.నగర ప్రముఖులు టీడీపి ముఖ్య నాయకులు చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి, ఆల్ షమి గ్రూప్ ఛైర్మన్ అబ్దుల్లాల సహకారంతో స్థానిక 13,14 డివిజన్లకు చెందిన తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జిలు కప్పల వెలుగు కుమారి, ఈతలపాటి రవికుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కట్‌చేసి,పార్టీ నాయకులకు తినిపించారు. అనంతరం 13,14 డివిజన్‌లకు చెందిన పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల 13,14 డివిజన్ నాయకులను అభినందించారు. పలువురు నాయకులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. రాజమహేంద్రవరం అభివృద్ధికి పాటుపడుతూ, నగరంలోని యువతకు ఉపాధి దిశగా తన పుట్టినరోజున మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వాసు కృషిని అభినందించారు. వాసు మంత్రిగా ఎదగాలని ఆకాంక్షించారు.అధికారంలోకి వచ్చిన నాలుగున్నర నెలల్లోనే ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కూరాకుల తులసి, 13,14 డివిజన్‌లకు చెందిన నాయకులు బంగారు నాగేశ్వరరావు,రాయి అప్పన్న, బొర్రా చిన్ని,ఈతలపాటి కృష్ణ, ఎర్రంశెట్టి రాజ్‌కుమార్, నగర బోయిన రామకృష్ణ,యేలూరి దేవిప్రసాద్,దాపట్ల చిన్ని,సిహెచ్ రాజు,మోర్స సోమరాజు, గూడపు మహేష్,ఎండి అసదుల్లా,కూరాకుల సత్య, రబ్బానీ,ఇస్మాయిల్, గొర్రె పర్తి ప్రతాప్ కుమార్,పెద్దఎత్తున కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.



# యువతకు ఉపాధి... అదే మా ధ్యేయం

**దేశానికైనా, రాష్ట్రానికైనా వెన్నెముక.. యువత... ఉపాధి లేక గత ఐదేళ్లు యువత అల్లాడి పోయారు**

**ప్రతి మూడు నెలలకు 100 మందికి మా ట్రస్టు ద్వారా వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**


**ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన.. సుమారు 10 వేల మంది అభ్యర్థులు హాజరు**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతిభ కలిగిన యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా తమ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని,ఆ దిశగానే నిర్ణయాలు కూడా తీసుకోవడం జరుగు తోందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు.అందులో భాగంగానే తన పుట్టిన రోజున ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్న ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో సుమారు 80 కంపెనీలతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.స్థానిక ఆర్ట్స్ కళశాల ఆవరణలో శనివారం జరిగిన మెగా జాబ్ మేళాను ప్రారంభించి




మాట్లాడారు.ఏ దేశానికైనా,రాష్ట్రానికైనా వెన్నెముక..యువతేనని అన్నారు.యువతీ, యువకులు బాగుంటేనే...ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలతో రాణిస్తేనే దేశం, రాష్ట్రం బాగుంటాయన్నారు. కానీ గత 5 ఏళ్లలో రాష్ట్ర యువత ఏ విధంగా అల్లాడిపోయారో మనమంతా చూశామన్నారు. ఒకవైపు ఉద్యోగాలు లేక మరోవైపు మనల్ని పక్కదారి పట్టించి, యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డగ్స్, ఇతర మత్తు పదార్థాలకు రాష్ట్రాన్ని కేంద్ర బిందువుగా మార్చిన గత గత పాలకులదని మండిపడ్డారు. వీటితోనే యువత భవిష్యత్తు, జీవితాలు నాశనం అయిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.దేవుడి ఆశీర్వాదం,అందరి ప్రేమాభిమానాలు.. యువత, మహిళలు, రైతులు, ఉద్యోగులు... ఇలా అన్ని వర్గాల కోసం ఆలోచించే కూటమి ప్రభుత్వం వచ్చిందన్నారు. తనను కూడా రాజమండ్రి చరిత్రలో ఎన్నడూ ఊహించని విధంగా భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. తనకు ఇంత గొప్ప కీర్తిని ఇచ్చిన ప్రజలకు తిరిగి గిఫ్ట్ ఇవ్వాలని భావించే.. ఈ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారు 80 కంపెనీలతో జాబ్ మేళా



ఏర్పాటు చేశామన్నారు. జాబ్ మేళాకు వచ్చిన కంపెనీలకు, అలాగే స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఉద్యోగ కల్పన అధికారులు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన రోజు నుంచి.. ఈ రోజు వరకు.. రోజూ తన కార్యాలయానికి కనీసం 40, 50 మంది ఉద్యోగాల కోసం వస్తుంటారని, అందులో చాలా మందిని కొన్ని కంపెనీలకు పంపించడం జరిగిందని గుర్తు చేశారు. అయితే చాలా మందికి ఉద్యోగాలు రాకపోవడం చూడడం వారికి సరైన స్కిల్స్ లేకపోవడం గమనించిన తాను దీనికి సంబంధించి సాఫ్ట్ వేర్ ట్రైనింగ్ లో ఎంతో అనుభవం ఉన్న అమరావతి సొల్యూషన్స్ వారితో మాట్లాడటం జరిగిందన్నారు. ప్రతీ 3 నెలలకు 100 మంది చొప్పున స్కిల్ ట్రైనింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అయితే... దీనికి 3 నెలలకు ఒక్కో అభ్యర్థికి అయ్యే ఖర్చు.. 20 వేల రూపాయలు కాగా తన వంతుగా, ఎవరైతే మంచి ప్యాకేజీతో ఉద్యోగాలు సాధించాలనుకొని.. స్కిల్ ట్రైనింగ్ కోర్సు చేయాలని వస్తారో... వారి తరపున తన సాయంగా ప్రతి వ్యక్తికీ 15 వేల రూపాయలు ఫీజు తమ భవానీ



చారిటబుల్ ట్రస్ట్ తరపున చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రకటించారు. కేవలం రాజమండ్రి యువతే కాకుండా.. చదువుకోవాలి, మంచి ఉద్యోగం తెచ్చుకోవాలని ఎవరు వచ్చినా నా వంతుగా సహకారం అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఎవరైతే ఆసక్తి, అర్హత ఉన్నవారు ఉంటారో.. వారంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కాగా ఈ జాబ్ మేళాకు దేశంలోని ప్రసిద్ధ సంస్థలకు నాన్ ఫైనాన్షియల్ బ్యాంకింగ్ , పార్మా , ఐటీ, కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. 80 కంపెనీలు హాజరు



కాగా సుమారు 10,000 మంది పైగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. తమ కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకోక్కటిగా అమలు చేస్తుందని త్వరలోనే నిరుద్యోగ భృతి హామీని అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీల నాయకులు, నగర కమిటీల నాయకులు, తెలుగు యువత, మహిళ కమిటీల సభ్యులు, అధిక సంఖ్యలో యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ సభ్యత్వం పేదలకు వరం లాంటిది

**ఎటపాకలో అట్టహాసంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం**

**కార్యకర్తలకు టిడిపి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది**

**వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు , టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు**

**ఐ టిడిపి ఎటపాక క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్**





**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం పేద ప్రజలకు వరం లాంటిదని ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు , టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు పిలుపునిచ్చారు. రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు అధ్యక్షతన వారి స్వగృహంలో శనివారం జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం ద్వారా సభ్యత్వం కలిగిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందించనున్నారని పేర్కొన్నారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద భీమాను నేడు రూ.5 లక్షలకు పెంచారని తెలిపారు. సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ.పది వేలు అందించనున్నారని అన్నారు. కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో సభ్యత్వ నమోదును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నాయకులు , కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాలని కోరారు. 5 లక్షల రూపాయల ప్రమాద భీమాతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీ ద్వారా అమలు చేయడం జరుగుతుందని అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఐ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ మాట్లాడుతూ సభ్యత్వం అనేది టిడిపి అందిస్తున్న సువర్ణ అవకాశంగా పేర్కొన్నారు. గతంలో ప్రమాద భీమా 2 లక్షలు మాత్రమే ఉండేదని , నేడు 5 లక్షలకు పెంచడం జరిగిందని తెలియజేశారు. అంతేకాకుండా మార్చిలో జరగబోయే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలు నిమిత్తం 2021 సంవత్సరానికి ముందు డిగ్రీ పాసైన వారు తప్పనిసరిగా తమ ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మొదటి సభ్యత్వాన్ని టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావుకు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వరావు , తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్ , గడేసుల రంజిత్ , ఎటపాక మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు పాటి సంపత్ , దాడి ప్రవీణ్ , దుద్దుకూరి రాము , అరకు పార్లమెంట్ పార్టీ కార్యదర్శి పెనుబల్లి సాయి , చేకూరి కృష్ణయ్య , గౌరీదేవిపేట సర్పంచ్ శివ కనకరాజు , నెల్లిపాక సర్పంచ్ కోర్స బద్రమ్మ , నెల్లిపాక గ్రామ కమిటీ అధ్యక్షులు ఏలూరు వెంకన్న , మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు , సీనియర్ నాయకులు పూరేటి వెంకటేశ్వరరావు , బొల్లా పుల్లయ్య , మాదినేని రమేష్ , ఎటపాక మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు రూప , దానే రాజు , సర్పంచ్ మోసం రాజులు , పెనుబల్లి వెంకన్న , చేకూరి సత్యనారాయణ , పాలడుగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేని షాప్‌లు బాణాచంచా నిలవ ఉండకూడదు

**రామచంద్రపురం పోలీస్ సర్కిల్ సిబ్బంది ఆదేశాలు**



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్** రామచంద్రపురం ఎస్ డి పి ఓ బి.రామ కృష్ణ ఆధ్వర్యంలో రాయవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని బాణాసంచా తయారీ టెంపరరీ సెల్లింగ్ షాపుల వారికి దీపావళి సందర్భంగా మీటింగ్ నిర్వహించారు. ఈ మేరకు వారికి బాణాసంచా వలన కలుగు ప్రమాదాలు, నష్టాలు గురించి తెలియజేసి,వాటి నివారణ చర్యలు గురించి వివరించడం జరిగింది. ఫైర్ ఎక్సటింగుషర్స్ లను అగ్ని ప్రమాదం జరిగినపుడు ఏ విధంగా ఉపయోగించాలని ఫైర్ ఆఫీసర్ డెమో చేసి చూపించారు.బాణాసంచా షాపుదారులు,నోటీఫై చేసిన ప్రదేశాల యందు, సంబంధిత డిపార్ట్మెంట్స్ నుండి అనుమతులు పొందిన తర్వాత మాత్రమే షాప్ లను ఏర్పాటు చేసుకోవాలి అని తెలియజేశారు.లైసెన్స్ లు పొందకుండా బాణాసంచా ను నిల్వ ఉంచరాదని హెచ్చరించారు. అనుమతులు పొందకుండా బాణాసంచా ను నిల్వ ఉంచిన యెడల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొనబడును అని తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో మండపేట రూరల్ సిఐ పి.దొర రాజు,రాయవరం ఎస్ఐ పి.బుజ్జిబాబు రామచంద్రాపురం ఫైర్ స్టేషన్ అధికారి ఎస్.నాగేశ్వర్రావు హాజరైనారు.



## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ,విజయభాస్కర్ ఆదేశాల మేరకు చింతూరు మండలం కార్యాలయం లో మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి నాయకత్వం లోశనివారము సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో తెలుగు యువత అద్యక్షుడు గెడ్డం సురేష్ కుమార్ చౌదరి, సీనియర్ నాయకుడు బిసి సెల్ అద్యక్షుడు అకోజు నూకచారి, మండల ఉపాధ్యక్షుడు వాస శ్రీరాంరెడ్డి, ఐ టీడీపీ మండల కో ఆర్డినేటర్ శ్యామల వినోద్, కళ్లేరు గ్రామ బూత్ ఇంచార్జీ బంధం రాజు,రమణ రెడ్డి, పి. ప్రసంగి, సయ్యద్ ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.



### మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ
## నూతన సభ్యత్వాలు నమోదు

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరంలో టీడీపీ జాతీయ పార్టీఅధ్యక్షులు,మాన్యశ్రీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రంప చోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయభాస్కర్ ఆదేశాల మేరకు కూనవరం మండలం కూనవరం పంచాయతీ పరిధిలో ఈరోజు తెలుగుదేశం పార్టీ నూతన సభ్యత్వాలు నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ సెక్రెటరీ గడ్డిపాటి ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు పాయం రాజులు, బట్ట సత్యనారాయణ, అభిచర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.



### కళాశాలను సందర్శించిన
## ఏపీ ఓపెన్ స్కూల్ రాష్ట్ర పరిశీలకులు

**వాల్ పోస్టర్‌ని ఆవిష్కరించిన రాష్ట్ర పరిశీలకులు**



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ రాష్ట్ర పరిశీలకులు గోపికృష్ణ శని వారం నాడు చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించినారు. ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాల రంపచోడవరం, దేవీపట్నం మండలం ఇందుకూరుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మారేడుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన అనంతరం ఆయన చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చేరుకున్నారు. చింతూరు జూనియర్ కళాశాల సిబ్బందితోఆయన మాట్లాడుతూ చదువుకోవాలని ఆసక్తి కలిగిన విద్యార్థులను, చదవకుండా బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదవ తరగతి మరియు ఇంటర్ విద్యను అభ్యసించేలా చేయాలని, అడ్మిషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దూరవిద్య విద్యా విధానంలో చదివిన వారు కూడా అనేక రంగాలలో ఉద్యోగాలు సంపాదించి మంచి స్థాయిలో ఉన్నారని, ఈ కార్యక్రమంలో సివిక్స్ అధ్యాపకులు దాసరి శ్రీనివాసరావు,ఇంగ్లీష్ అధ్యాపకులు కోఆర్డినేటర్ లాడే శ్రీనివాసరావు,బోటనీ అధ్యాపకులు పప్పుల రాము,విఆర్ పురం జిల్లా పరిషత్ హై స్కూల్ ఓపెన్ కోఆర్డినేటర్ కారం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు ప్రారంభం ...!

**- అధికార పార్టీపై ప్రజల అభిమానం - సభ్యత్వాలతో బీమా సౌకర్యం ఆకర్షణ - ఆన్‌లైన్‌లో డిజిటల్ విధానంలో సభ్యత్వం - 40,000 సభ్యత్వాల నమోదు లక్ష్యం - సభ్యత్వ నమోదుకు 15 మంది సుశిక్షితులు - శనివారం రోజే 1500 మంది సభ్యుల నమోదు**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ రంగస్థలంపై 40 వసంతాలు పూర్తి చేసుకున్న తెలుగు దేశం పార్టీకి మరో మారు జనం మద్దతుతో జవసత్వాలను మరింత సమకూర్చు కునేందుకు, రాజకీయ యవనికపై పార్టీ స్థానాన్ని మునుపటి కన్నా మెరుగ్గా సుస్థిరం చేసుకునే లక్ష్యంతో పార్టీ సభ్యత్వ నమోదు 2024-2026 కార్యక్రమానికి పార్టీ శ్రీకారం చుట్టింది. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి తన సభ్యత్వాన్ని సీఎం పునరుద్ధరించుకున్నారు. సభ్యత్వ నమోదును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నేతలు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాలని నేతలకు చంద్రబాబు పిలుపును ఇచ్చారు. "టీడీపీ రాక ముందు తెలుగు జాతికి గుర్తింపు లేదు. టీడీపీ రాకముందు తెలుగు వాళ్లను మద్రాసీ అని పిలిచేవారు. తెలుగు వాళ్లకు ఎన్టీఆర్ ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చారు. కార్యకర్తల మనోభావాలను టీడీపీ గౌరవించింది. రాజకీయ విశ్వవిద్యాలయం తెలుగుదేశం పార్టీ. అనేక మంది నాయకులను తయారుచేసిన పార్టీ తెలుగుదేశం. ఇప్పుడు ఎవర్ని చూసినా వారి రాజకీయ జీవితం టీడీపీతోనే ప్రారంభమైంది. రాజకీయ కార్యకర్తల కోసం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. దీనిలో భాగంగానే ప్రత్తిపాడు నియోజకవర్గంలో కూడా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరోక్షంలోనే సభ్యత్వాల నమోదు కార్యక్రమం శనివారం లాంఛనంగా



ప్రారంభమైంది. నియోజకవర్గంలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి నాలుగు మండలాల తోపాటు ఏలేశ్వరం నగర పంచాయతీలో సహా పార్టీ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు సభ్యత్వాల నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకుని కాకినాడ జిల్లా స్థాయిలో అత్యధిక సంఖ్యలో సభ్యులను చేర్పించాలని ఎమ్మెల్యే సత్యప్రభ పిలుపును ఇచ్చారు. ఆమె ఆదేశాలు మేరకు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం జోరు అందుకుంది. మండలాల్లో గ్రామాల వారీగా సభ్యత్వాల నమోదు జోరు అందుకుంది. సభ్యత్వాల నమోదుకు 15 మంది యువకులకు తగిన తర్ఫీదు ఇచ్చి వారిని సుశిక్షితులుగా తీర్చి దిద్దారు. వీరు గ్రామాల్లోని స్థానిక పార్టీ నాయకులను సమన్వయం చేసుకుంటూ పార్టీ సభ్యత్వాల నమోదును ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారు. సభ్యత్వాల నమోదు విధి విధానాల కరపత్రాలను ఎక్కడికక్కడ అందుబాటులో ఉంచి ఆన్‌లైన్‌లో వాట్సాప్, టెలిగ్రాం, క్యూఆర్ కోడ్ స్కానింగ్, పార్ వంటి డిజిటల్ విధానంలో సభ్యత్వాల నమోదు చేయడం ఈ దఫా ప్రత్యేకత. రూ. 1,00,000 రుసుమును చెల్లించిన వారికి శాశ్వత సభ్యత్వం ఇస్తున్నారు. రూ. 100 రుసుమును చెల్లించిన వారికి గతంలో ఉన్న రూ. 2,00,000ల బీమాను రూ.5,00,000 లకు పెంచారు. సభ్యత్వ గుర్తింపు కార్డు ఉన్న సభ్యులు చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ.10,000 లను ఇవ్వనున్నారు. అలాగే కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందించనుంది. ఈ సౌకర్యాలు అన్నీ సభ్యులు కాగోరే వారికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంతే కాకుండా విశ్వ విఖ్యాత నట చక్రవర్తి, ఆంధ్రుల ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల రాజకీయ ఆత్మగౌరవ ప్రదాత నందమూరి రామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీ కావడం, అందునా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలనపై అచంచల విశ్వాసం, అభిమానంతో పార్టీలో సభ్యుల చేరికలు సజావుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో నియోజకవర్గం వ్యాప్తంగా సభ్యత్వాల నమోదు కార్యక్రమం ప్రారంభమైన శనివారం ఒక్క రోజే మర్రివీడు, ఏలేశ్వరం టౌన్, ఏలేశ్వరం నగర పంచాయతీ, ఏలూరు, చినశంకర్లపూడి, లంపకలోవ తదితర గ్రామాల్లో సుమారు 1500 మంది వరకూ స్వచ్ఛందంగా సభ్యులుగా చేరడం చెప్పుకోతగ్గ విశేషం. ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామంలో నాయకుల ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం శనివారం కోలాహలంగా జరిగింది. ఈ సభ్యత్వాల నమోదు కార్యక్రమం వారం రోజుల పాటు కొనసాగనున్నది. అవసరాన్ని మరింత గడువును కేంద్ర పార్టీ పొడిగించినా పొడిగించవచ్చు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### 117వ వారం
## సాయిప్రియ సేవా సమితి అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంతలో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాటసారులకు నిర్వహించిన డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం ఈ శనివారం కూడా విజయవంతంగా జరిగింది. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ హోల్ సేల్ కిరాణా, జనరల్ స్టోర్స్ యజమాని, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో 117వ వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సందర్భంగా మధ్యాహ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం మధ్యాహ్నం కూడా 10.30-1.30 గంటల మధ్య మొత్తం 730 మందికి అన్నదానం చేసారు. పైన భారీగా వర్షం కురుస్తున్నప్పటికీ టార్పాలిన్ టెంటుల క్రింద ఈ అన్నదానం నిర్విఘ్నంగా సాగింది. సమయానికి అన్నార్తుల క్షుద్బాధను తీర్చి సంతృప్తి పరచింది. దీంతో అన్నదానాన్ని స్వీకరించిన వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ డొక్కా సీతమ్మ అన్న పానీయ సదుపాయ కేంద్రంలో ఆహార వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లం కిషోర్, దుర్గాడకు చెందిన తోగర స్వామి, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీనులను జ్యోతుల శ్రీనివాసు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆదరణ ఉన్నంత వరకూ ఈ ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం ప్రతీ శనివారం మధ్యాహ్నం పూట నిరవధికంగా కొనసాగుతూ ఉంటుందని, ఈ అన్న సదుపాయ కేంద్రం



ఆశయానికి అనుగుణంగా అర్హులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చింది.

### ప్రత్యేక గిరిజన పంచాయతీని
## ఏర్పాటు చేయండి...!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఒక పంచాయతీలో అంతర్భాగంగా ఉన్న కొన్ని గ్రామాలను విడదీసి వాటిని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఉప ప్రణాళిక ప్రాంత గిరిజనులు ఒక సరికొత్త అభ్యర్థనను తాజాగా వెలుగులోకి తెచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని గౌరంపేట పంచాయతీ పరిధిలోని మాసంపల్లి, గొంధి, రాజారం, మాంసంపల్లి జగన్నాధపురం ఉప ప్రణాళిక గిరిజన గ్రామాలను కలిపి ఒక ప్రత్యేక గిరిజన పంచాయతీని ఏర్పాటు చేయాలని కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ కు శుక్రవారం గిరిజనులు ఓ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు ఆయనను కాకినాడలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కలిశారు. ఈ మండలంలోని 14 పంచాయతీల పరిధిలో 16 సచివాలయాలు ఉండగా 32 గ్రామాలు ఉన్నాయి. వీటిలో 16 మైదాన ప్రాంత గ్రామాలు అయితే మిగతా మరో 16 గ్రామాలు ఉప ప్రణాళిక ప్రాంత గిరిజన గ్రామాలుగా ఉన్నాయి. అయితే ఐదు గ్రామాలతో కూడిన గౌరంపేట పంచాయతీ కేంద్ర గ్రామం గౌరంపేట మైదాన ప్రాంత పరిధిలోనికి వస్తుండగా, దానిలోని మిగతా మాసంపల్లి, గొంధి, రాజారం, మాంసంపల్లి జగన్నాధపురం గిరిజన గ్రామాలు రంపచోడవరం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థకు అనుబంధంగా ఉప ప్రణాళిక ప్రాంతం పరిధిలోనికి వస్తున్నాయి. ఈ కార్యక్రమంలో గౌరంపేట మాజీ సర్పంచ్ మీసాల శ్రీకృష్ణ లోవరాజు, నందా రాంబాబు, చిన్న అప్పలరాజు, సత్యనారాయణ, బాబురావు ఉన్నారు.

### ప్రజల మనోభావాలను
## దెబ్బ తీసే ప్రయత్నం మానుకోవాలి

**- డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ గోడ కట్టడం సరైంది కాదు**
**- జిహెచ్ఎంసి అధికారుల తీరు సరిగా లేదు**
**- మాల మహానాడు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు అల్లాడి పాల్ రాజ్**

**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదర్శనగర్ కాలనీలో మాల మహానాడు పట్టణ అధ్యక్షులు దేగల శివ అధ్యక్షతన శనివారం మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాల మహానాడు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర రాజధానిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్




బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న ఫెన్సింగ్ తీసివేసి గోడను కట్టి లోపల ఏం జరుగుతుందో కనపడకుండా చేసే ప్రయత్నం సరైంది కాదని జిహెచ్ఎంసి అధికారుల తీరును దుయ్యబట్టారు. అంబేద్కర్ తమ ఆరాధ్య దైవమని, ప్రపంచానికి దిక్సూచి అని దేశ ప్రజలందరూ అంబేద్కర్‌ను దేవుడుగా నిరంతరం పూజిస్తుంటే, దర్శించుకోవడానికి ఓపెన్‌గా కనిపించే ఆ మహా నాయకుని చుట్టూ గోడ కట్టి కనపడకుండా చేసే ప్రయత్నం జిహెచ్ఎంసి వాళ్లు చేస్తున్న కుట్ర అని పేర్కొన్నారు. గతంలో



పంజాగుట్ట సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి తీరని ద్రోహం చేశారని, ఆ నిర్మాణానికి ఎన్నో ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఏర్పడిందని, ఈ విగ్రహం చుట్టూ కూడా అదే పద్ధతిలో చేసే ప్రయత్నాన్ని మానుకోవాలని హితవు పలికారు. ప్రపంచదేవుడుగా పూజిస్తున్న బాబాసాహెబ్ అంబేద్కర్ ను కనిపించకుండా చేసే ప్రయత్నం కుట్ర జరుగుతుందని రాష్ట్రంలో ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఈ ప్రయత్నం ఉందని , సరైన విధానం కాదన్నారు. పోలీస్ కమిషనర్ వివరణతో రెండు రోజుల పాటు తమ నిరసనను వాయిదా వేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేసిన మోసం కారణంగా పంజాగుట్టలో విగ్రహాన్ని కోల్పోవడం జరిగిందని అదేవిధంగా నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే ప్రయత్నం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని మాల మహానాడు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు అల్లాడి పాల్ రాజ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కార్యకర్తలు సభ్యత్వాన్ని విధిగా నమోదు చేసుకోవాలి

**- నెల్లిపాకలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం - టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్పా శ్రీనివాస్ - ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్‌బాబు**

**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** టిడిపి కుటుంబ సభ్యులు , కార్యకర్తలు సభ్యత్వాన్ని విధిగా నమోదు చేసుకోవాలని టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్పా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో టిడిపి పార్టీ కార్యాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్పా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం పార్టీ 42 సంవత్సరాలుగా కార్యకర్తలకు అండగా ఉంటూ కార్యకర్తల సంక్షేమం కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలుపెట్టిందన్నారు. కార్యకర్తలకు ఎటువంటి ఆపద వచ్చినా, ప్రమాదం జరిగినా కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవటం లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం



రూ.100తో సభ్యత్వ నమోదు చేసుకుంటే 2 లక్షలు ఉండే ప్రమాద భీమాను 5 లక్షల వరకు పార్టీ పెంచిందని, అదనంగా వ్యక్తి సాధారణంగా మరణిస్తే దహన ఖర్చుల నిమిత్తం రూ 10 వేలు తెలుగు దేశం




పార్టీ అందిస్తుందని, పార్టీ కార్యకర్తలు అందరూ కూడా సభ్యత్వం నమోదును విధిగా చేసుకోవాలని ప్రతి ఒక్కరికి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, నెల్లిపాక సర్పంచ్ కోర్స భద్రమ్మ, ఎంపిటిసి పాయందేవి, తెలుగు యువత అధ్యక్షులు నల్లజాల మధు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కనితి మధు, గుత్తా వెంకన్న , బి.ధర్మనాయక్, పెద్దినేని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటీసీ దుద్దుకూరి సింహాద్రి, మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అప్పలస్వామి, ఎస్సీ సెల్ కార్యదర్శి పసుపులేటి రాంబాబు, తెలుగు యువత దాడి ప్రవీణ్, బిసి సెల్ నాయకులు ముత్యాలు, ఉండేటి రమేష్, ఉండేటి ఎంకన్న, చీదరగడ్డ ఏడుకొండలు, బానోత్ సౌమ్య, లావుడియా శంకర్, బానోతు రాంబాబు, సోయంరాజు, బొల్లా రమేష్ , ఊకే ముత్తయ్య , గుర్రం సూర్యం తదితరులు పాల్గొన్నారు.




ఆంధ్రప్రదేశ్ కు

## హడ్కో సంస్థ నుంచి మరో తీపికబురు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీకి ప్రభుత్వ రంగ సంస్థ హడ్కో మరో తీపికబురు వినిపించింది. రాష్ట్రంలో విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి నిధులు ఇచ్చేందుకు అంగీకరించింది..
మంత్రి గొట్టిపాటి రవికుమార్తో హడ్కో ఛైర్మన్ సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న విద్యుత్ రంగ ప్రాజెక్టులపై చర్చ జరిగింది.
ఈ క్రమంలోనే సబ్ స్టేషన్ల నిర్మాణం కోసం ఆర్థిక సాయం చేయడానికి హడ్కో అంగీకరించింది.



## బైక్ ఢీకొని వృద్ధుని మృతి

**కృష్ణాజిల్లా, విశ్వంవాయిస్ న్యూస్**

కృష్ణాజిల్లా గోశాల గ్రామంలో రోడ్డుపై నిలబడి ఉన్న వృద్ధుడిని వేగంగా వచ్చి ఢీ కొట్టిన బైక్ తీవ్ర గాయాలు అయిన వృద్ధుడిని జొన్న గంటి లక్ష్మీపతిరావు (67)గా గుర్తించిన పోలీసులు. చికిత్స పొందుతూ మృతి చెందిన లక్ష్మీపతిరావు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కంకిపాడు పోలీసులు






## అడవిపాలెం సర్పంచ్ వార్డ్ మెంబెర్ ని పరామర్శించిన మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు



**రాజోలు, విశ్వంవాయిస్ న్యూస్** రాజోలు నియోజకవర్గం మలిపురం (మండలం) అడవిపాలెం గ్రామంలో ప్రభుత్వ భూమి విషయంలో గ్రామ సర్పంచ్, భర్త వార్డు మెంబర్లపై దాడి.. 2021 లో నూతనంగా ఏర్పడిన అడవిపాలెం పంచాయతీ. నూతన పంచాయతీకి భవనం లేకపోవడంతో 1 ఎకరం 96 సెంట్లు ప్రభుత్వ పోరంబోకు భూమిని సర్వే చేస్తున్న సమయంలో రగడ...పంచాయతీ బోర్డు నెంబర్లు తీర్మానం మేరకు ప్రభుత్వ భూమి ఎకరం 96 సెంట్లు భూమిని సర్వే చేస్తున్న సమయంలో రగడ.. సర్వేకి సమీపంలో నిలబడి ఉన్న సర్పంచ్ భర్త, వార్డు నెంబర్లపై దాడి. ఒకరికి తలుకు తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలు విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు గారు రాజోలు ఏరియా ఆసుపత్రికి వెళ్లి సర్పంచ్ కొల్లు అనంతలక్ష్మి, వార్డ్ మెంబర్,కొల్లు నర్సింహాస్వామి, కందికట్ల శాంతి, యడ్ల రత్నకుమార్, కందికట్ల శశి కుమార్,ని పరామర్శించారు,అయనతో రాజోలు మండల అధ్యక్షులు కట్టా శ్రీను, మంగెన సింహాద్రి చెల్లింగి ఈశ్వరి, ఉచ్చుల వెంకట్రావు,గొల్ల చిన్ని, అడబాల సిరి,పొనమండ రాజేష్,అడబాల జానకి రామ్, నల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మూసి బాధితులకు అండగా బిజెపి మహా ధర్నా

**పాల్గొన్న మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి**



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మూసి సుందరీకరణ, పునర్జీవం పేరుతో పేదల ఇళ్లను కూల్చి వేస్తున్నారు. ఈ సందర్భంగా వారికి బిజెపి అండగా నిలుస్తూ ఈరోజు ఉదయం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద మూసి బాధితులకు అండగా బిజెపి మహాధర్నా కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి చేయా ల్సింది పోయి, హైడ్రా, సుందరీకరణ పేరుతో ఇళ్ళు కూల్చుకుంటూ వెళుతున్నారని, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుం టున్నారన్నారు. పేద, మధ్యతరగతి వర్గాలు బాధపడు తున్నాయని, వారికీ భరోసా కల్పించేందుకే ధర్నా కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్,ఎంపీ ఈటల రాజేందర్,మహిళా నేతలు, కార్యకర్తలు,మూసి బాధితులు, తదితరులు పాల్గొన్నారు.

రైతన్నా సుఖీభవ అంటు 117 వ వారం కూడా

## అన్నపానీయ సదుపాయ కేంద్రం నిర్వహణ

**-జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు**



**తూర్పుగోదావరి, విశ్వంవాయిస్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ పిలుపు, ప్రజాసేవ స్ఫూర్తితో, నాటి జిల్లా జనసేన అధ్యక్షులు, నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రి కందుల దుర్గేశ్ చేతులపై ప్రారంభోత్సవం చేయబడి తూర్పు గోదావరి జిల్లా జనసేన కార్యదర్శి, సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు, జనసేన నాయకులు పిఠాపురం నియోజకవర్గము జ్యోతుల శ్రీనివాసు నేటికి ఏర్పాటు చేస్తున్నా శ్రీమతి డొక్కా సీతమ్మ అన్న పానీయసదుపాయ కేంద్రం నందు ప్రతి శనివారం పిఠాపురం పశువుల సంత వద్ద రైతులఅన్నపానీయస దుపాయమును కల్పించుచున్నారు. వడ్డన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పిఠాపురం నగరజనసేన నాయ కులు అల్లంకిషోర్, రమణ, జ్యోతుల నాని, విప్పర్తిశ్రీను తది తరులు యితర రైతులు ఆహారపానీయ వడ్డనలో పాల్గొని రైతులకు తమ సేవలను అందించించారు.

# టిడిపి సభ్యత్వంతో ప్రతి ఒక్కరికీ కొండంత అండ

## టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**తూర్పుగోదావరి, విశ్వంవాయిస్ న్యూస్** ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వం నమోదు చేసుకోవాలని తద్వారా కుటుంబానికి అండగా ఉంటుందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ జడ్పీ ఛైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. గోకవరం మండలంలో తంటి కొండ, గాదె లపాలెం, ఇటుకాయలపల్లి కృష్ణుని పాలెం గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. తంటికొండ గౌరీదేవి ఫంక్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జ్యోతుల నవీన్ ప్రారంభించారు. ముందుగా వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి బత్తుల సత్తిబాబు కు మొదటి సభ్యత్వం అందించారు.. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎవరికైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి అండగా చంద్రన్న బీమా ఐదు లక్షలు సభ్యత్వం తీసుకున్న వారికి రెండు లక్షలు అందించే వారిని వైసీపీ ప్రభుత్వంలో ఎవరికీ బీమా సౌకర్యం కల్పించలేదని మళ్లీ మన ప్రభుత్వంలో టిడిపి సభ్యత్వం తీసుకున్న వారికి 5 లక్షల రూపాయలు బీమా సౌకర్యం కల్పిస్తుందని చంద్రన్న బీమా కూడా తొందరలోనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ అందిస్తున్న పెళ్ళికానుక కు గ్రామాల్లో అందరూ సహకరించి నీమా నియమాలు అందరికీ తెలియజేయాలని ఎమ్మెల్సీ ఎన్నికలకు అభ్యర్థిని ప్రకటించడంలో జ్యోతుల నెహ్రూ కీలకపాత్ర పోషించారని మనందరం కష్టపడి పట్టబద్దుల ఓట్లు నమోదు చేయించి అభ్యర్థి రాజశేఖర్ గెలుపుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, కన్నబాబు, భరత్ బాబు, మంగ రౌతు రామకృష్ణ, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, జనపరెడ్డి బాబు, బదిరెడ్డి అచ్చన్న దొర, పాలూరి బోస్ బాబు, అనుకూల శ్రీకాంత్, అడబాల వెంకటేశ్వరరావు, నీలం శ్రీను, బదిరెడ్డి బాబి, దాసరి సీతారామకృష్ణ, పెద్దాడ వెంకన్న దొర, గునిపే భరత్, బదిరెడ్డి నాగ సూర్య సత్యనారాయణ, నాగం వెంకటపతి, మలిరెడ్డి సిరి, గెడ్డం బాబు, బీసెట్టి వెంకన్న, వెలిశెట్టి వెంకన్న దొర, సాలాపు నలమహారాజు, గల్లా రాము, మండిగ గంగాధర్, బదిరెడ్డి రవి, కొంగరపురాజు ,చింతల నాగేశ్వరరావు, గండిపూడి శ్రీధర్, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాజకీయ వేధింపులు తట్టుకోలేక అస్వస్థకు గురై హాస్పిటల్లో చేరిన ఫీల్డ్ అసిస్టెంట్ సుగుణను పరామర్శించిన ఫీల్డ్ అసిస్టెంట్ సంఘ నాయకులు!!



**అన్నమయ్య జిల్లా, విశ్వంవాయిస్ న్యూస్** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ మండలం బుడుగుంట పల్లి పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ దళిత ఉద్యోగి, చౌడవరం సుగుణ, ఎటువంటి ఆరోపణ లేక పోయినా, నిజాయితీగా పనిచేస్తున్న, ఏమైనా తొలగించి, అక్కడ కూటమి నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్ గా, పెట్టుకోవాలని, ఈమెను తొలగించాలని, ఏపీ డి పై, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఒత్తిడి తేవడంతో, రోజు వేధించడంతో, అస్వస్థకు గురై, ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకుంటున్నారు. హాస్పిటల్ లో ఫీల్డ్ అసిస్టెంట్ సంఘ నాయకులు, సిఐటియు శివయ్య పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా, సిఐటియు జిల్లా అధ్యక్షులు, చంద్రశేఖర్ మాట్లాడుతూ, వారికి ఏమైనా జరిగితే, కూటమి నాయకులు బాధ్యత వహించాలని హెచ్చరించారు. కూటమి నాయకులు, కొత్త ఉద్యోగుల కోసం పోరాడకుండా, గత ప్రభు త్వంలో తెచ్చుకున్న ఉద్యోగాలు తీసి తమ వారిని పెట్టుకోవాలని రాజకీయ వేధింపులు పాల్పడడం సరే కాదని తెలిపారు. రాజకీ యాల్లో శాశ్వత మిత్రులు శత్రువులు ఉండరన్నారు. స్థానికంగా కూడా, వీరు గతంలో వైసీపీలో ఉన్న, కొందరు టిడిపిలో చేరినప్పుడు మీరు కూడా వారికే సహకరించినారని తెలిపారు. కూటమి మిత్రులు, జనసేన నాయకులు మీరు పైన ఒత్తిడి తీసుకొని వచ్చి, తమ వారిని పెట్టుకోవాలని అధికారులపై రోజు ఒత్తిళ్లు తీసుకురావడం, ఆమె ఆందోళన గురై హాస్పిటల్ చేరడం ఆందోళనకరమన్నారు. ఈ విషయం స్థానిక నాయకులతో కలసి అధికార పార్టీ టిడిపి ఇన్చార్జి ముక్క రూపనంద్ రెడ్డి వారి దృష్టికి తీసుకువెళ్లారన్నారు. ఎవరు తీసివేయరని, హామీ ఇచ్చిన ,క్రింది స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులపై ఒత్తిడి చావ డం అస్వస్థ గురి కావడం జరిగిందని తెలిపారు. ఏపీ డి విచారణ జరిపిన ఎటువంటి ఆరోపణ లేవని తేల్చినారు అని చెప్పారు. ఇప్పటికైనా ప్రెస్టేజ్ లకు పోకుండా, తక్షణం రాజకీయ వేధింపులు ఆపాలని లేకుంటే

# జర్నలిస్టుల అక్రెడిటేషన్ల జీవో 1395 ను సవరించాలి



- -మీడియా అకాడమీ ఛైర్మన్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకోవాలి
- -అక్రెడిటేషన్ల విధి విధానాల కమిటీలో జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి
- -మంత్రి పొంగులేటికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి.

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డులకు సంబంధించి నియమ నిబంధనల మార్పు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో 1395 లోపభూయిష్టంగా,ఏకపక్షంగా ఉందని, ఈ జీవోను వెంటనే సవరించి ప్రభుత్వం వేసిన అన్ని జర్నలిస్టు సంఘాలకు, చిన్న పత్రికలకు, మహిళా జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవ పున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్,ఎల్గొయి ప్రభాకర్, తదితరులు శనివారం రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ గురుతర బాధ్యతలను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు సమాజం బాగోగులే లక్ష్యంగా పనిచేస్తూ సర్కారుకు సహక రిస్తున్నారని, అలాంటి జర్నలిస్టులకు గుర్తింపు కోసం ప్రభుత్వం సమాచార శాఖ నుంచి అక్రెడిటేషన్ కార్డులను ఇస్తున్నదని అన్నారు. తెలంగాణలో 2015 లో అక్రెడిటేషన్ రూల్స్ తో పాటు జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జీవో 239 ను అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందని, రూల్స్ ఫ్రేమ్ చేయడానికి మాజీ సంపాదకులు రామచంద్ర మూర్తి నేతృత్వంలో అల్లం నారాయణ, కే. శ్రీనివాస్ రెడ్డి, క్రాంతికిరణ్, కే శ్రీనివాస్ ఇతర సీనియర్ ఎడిటర్లతో కలిపి కమిటీ వేసి అక్రెడిటేషన్ ల మార్గదర్శకాలు రూపొందించారని తెలిపారు. వాటిని జీవో 239 ద్వారా ఆమోదించి గత పదేండ్లుగా అమలు చేస్తున్నారని, అయితే తాజాగా అక్రెడిటేషన్ రూల్స్ మార్చేందుకు ప్రభుత్వం జీవో 1395 ను జారీ చేసిందని, అయితే ఈ జీవో అసంబద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ జీవో కు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవో లో సీనియర్ ఎడిటర్ లు కాకుండా మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక జర్నలిస్టు యూనియన్ చెందిన వారికే ప్రాతినిధ్యం కల్పించారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన జీవో 239 ప్రకారం మూడు జర్నలిస్టు సంఘాలకు అవకాశం ఇవ్వాలని, కానీ ఇవ్వలేదని, అలాగే చిన్న పత్రికలను, మహిళా జర్నలిస్టులను పట్టించుకోలేదని వారు మంత్రితో అన్నారు. మీడియా అకాడమీ కనుసన్నల్లో ప్రభుత్వం ఏకపక్షంగా జారీ చేసిన ఈ కొత్త జీవోను ఖచ్చితంగా సవరించిన తరువాతే అక్రెడిటేషన్ కార్డుల నిబంధనలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. గతంలో నిబంధనలు రూపొందించిన పెద్దమనుషులే మళ్లీ ఇప్పుడు కొత్త నిబంధనల జపం చేస్తున్నారని, మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక యూనియన్ గానీ, మీడియా అకాడమీ గానీ జర్నలిస్టుల అక్రెడిటేషన్ల విషయంలో వాస్తవాలు చెప్పడం లేదని విమ ర్శించారు. అనంతరం వారు సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ హనుమంతరావుకు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ జగన్ కు సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు సలీమా,చంద్రశేఖర్,రాజశేఖర్,నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి, హెచ్ యూజే కార్యనిర్వాహక కార్యదర్శి నాగవాణి, పి.విజయ తదితరులు ఉన్నారు.

## ఝార్ఖండ్ ఎన్నికల అంబాసిడర్ గా మహేంద్ర సింగ్ ధోని




భారత క్రికెట్ దిగ్గజం మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని ఝార్ఖండ్ ఎన్నికలకు బ్రాండ్ అంబాసిడర్గా వ్యవహ రించనున్నారు. వచ్చే నెలలో ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి, ధోని సొంత రాష్ట్రం ఝార్ఖండ్ కావడంతో ప్రజలపై ప్రభావం చూపే సెలబ్రిటీ సామాజిక బాధ్యత తీసుకోవాలని, ఎన్నికల కమిషన్ భావించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కె.రవికుమార్ ప్రకటించారు. స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమం కింద ఓటర్లలో అవగాహన కలిగించేందుకు మహేంద్ర సింగ్ ధోని తోడ్పాటు అందిస్తారని ఆయన తెలిపారు. అలాగే ఎన్నికల ప్రచారంలో తన ఫొటోను ఎన్నికల సంఘం వాడుకునేందుకు కూడా ధోని, అంగీకరించినట్లు ఈసీ వెల్లడించింది. ఇదిలాఉంటే.. వచ్చే ఏడాది జనవరి 5తో ఝార్ఖండ్ అసెంబ్లీ గడువు ముగియనుంది. దాంతో ఈ నవం బర్లో అక్కడ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఎన్నికల కమిషన్ షెడ్యూల్ కూడా విడుదల చేసింది. ఇక 81 అసెంబ్లీ స్థానాలు కలిగిన ఝార్ఖండ్ లో రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి.

## టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్





**పెనమలూరు, విశ్వంవాయిస్ న్యూస్** పెనమలూరు నియోజకవర్గం పోరంకి. పెనమలూరు నియోజకవర్గం టీడీపీ కార్యాలయం లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్.. అనంతరం నియోజకవర్గం లో 32 కుటుంబాలకు సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసారు..
బోడె ప్రసాద్ కామెంట్స్... పార్టీ సభ్యత్వ నమోదు కార్యకర్తలకు అండగా ఉంటుంది.. దీని కొరకు సాధారణ సభ్యత్వం 2 సంవత్సరాలకు గాను 100 రూ మరియు శాశ్వత సభ్యత్వం లక్ష రూపాయలు.. సభ్యత్వం నమోదు ఉన్నవారు సాధారణంగా మరణిస్తే మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు అందిస్తాం.. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకాలు అన్ని కనుమరుగయ్యాయి.. రాబోయే పట్టభద్రుల ఎన్నికలు మరియు తాడిగడప మున్సిపల్ ఎన్నికల్లో విజయం కోసం సమిష్టిగా కృషి చేయాలి.. రాబోయే కాలంలో రాష్ట్రంలో సుమారు లక్ష యాభై వేల కోట్ల రూపాయల పనులకు శ్రీకారం చుట్టు బోతున్నారు.. దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీని అమలు చేస్తాం.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం.. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ పై పలు కీలక వ్యాఖ్యలు చేశారు.. జగన్ కుటుంబ పరమైన సమస్యలను కూడా తెలుగుదేశం పై మోపడానికే చూస్తాడు..

## ఏపీలో నేటి నుంచి టీడీపీ సభ్యత్వ నమోదు మొదలు



**రాజోలు, విశ్వంవాయిస్ న్యూస్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజవర్గం ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నేటినుంచి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు కార్యక్రమాన్ని ప్రారంభించారని పెద్దాపురం నియోజకవర్గ పరిశీలకులు బోళ్ళ వెంకటరమణ అన్నారు. ఈ సందర్భంగా వెంకటరమణ రాజోలు అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు జరుగు సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందించనున్నారు. రూ.వంద చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి గతంలో రూ.2లక్షలుగా ఉన్న ప్రమాద బీమాను రూ.5 లక్షలకు పెంచారని మన యువ నాయకుడు లోకేష్ చేసిన కృషితో ఇది సాధ్యపడిందని ప్రతి కార్యకర్త నియోజకవర్గం లోని అత్యధికంగా సభ్యత నమోదు చేయాలని గ్రామ శాఖ, మండల శాఖ అధ్యక్షులకు కోరారు.





## లోకా మల్లేశ్వరరావుకు బుడమేరు వారియర్స్ పురస్కారం అందజేత

**రాజానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** రాజానగరం మండలం హౌసింగ్ బోర్డు కాలనీ గ్రామానికి చెందిన లోకా మల్లేశ్వర రావుకు బుడమేరు వారియర్స్ అవార్డు లభించింది.ప్రజా వైద్య శాలవారు నిర్వహించిన జాతీయ అవార్డులలో భాగంగా విజ యవాడలోని చిట్టి నగర్లో యస్ .వి. పంక్షన్ హాల్లో బుడ మేరు వారియర్స్ పురస్కారం విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి,ప్రజా వైద్యశాల అధినేత డాక్టర్ శ్రావణ్ కుమార్, టూటౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండలరావు ఇతర ప్రముఖులు చే తులు మీదగా ఇవ్వడం జరిగింది.



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంపై కమిషనర్ సమీక్ష

**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్:** ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన విజ్ఞాపనలపై అధికారులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని కాకినాడ నగరపాలకసంస్థ కమిషనర్ భావన అన్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంపై కమిషనర్ సమీక్షించారు. అన్ని విభాగాల ఉన్నతాధికారులతో నిర్వహించిన ఈ సమావేశంలో కమిషనర్ సుదీర్ఘంగా చర్చించారు.

## జగన్నాథపురంలో నాటుసారా తయారీ పై దాడి : అడపా

### ఇద్దరు అరెస్టు,35 లీటర్ల నాటుసారా స్వాధీనం



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** జిల్లాలోని కోరుకొండ మండలం జగన్నాథపురం గ్రామంలో నాటు సారా తయారీ కేంద్రంపై దాడిచేసి ఇద్దరిని అదుపులోకి తీసుకొని 35 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ అడపా సతీష్ తెలిపారు. శనివారం మధ్యనిషేధం మరియు అబ్కారీశాఖ రాజమహేంద్రవరం అసిస్టెంట్ కమిషనర్ ఎం శివప్రసాద్ ఆదేశాల మేరకు ముందస్తు సమాచారంతో జగన్నాథపురం బాపనమ్మ గుడి సమీపంలో నాటుసారా తయారు చేస్తుండగా నాటుసారా బట్టిపై దాడి చేసి, ధారా వీరవెంకట సత్య నారాయణ, వీర పండులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 35 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామన్నారు. సుమారు 400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు.

వీరి ఇరువురుపై కేసు నమోదు చేశామన్నారు. జిల్లాలో నాటుసారా తయారీ కేం ద్రాలపై ఉక్కుపాదం మోపుతా మన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దొంగ సుబ్బారావు, అప్పారావు, పి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగస్వామి ఆలయ 84వ దసరా మహోత్సవాలు ముగింపు లో అన్నసమర్పణ

### - 3000 మంది భక్తులు ప్రసాదాన్ని అందజేత



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక జాంపేట మార్కెట్ వద్ద ఉన్న పాండు రంగస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన విజయ దుర్గ అమ్మవారి 84వ దసరా మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయ కమిటీ సుమారు నాలుగువేల మందికి అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయకమిటీ అధ్యక్షులు పొ ట్నూరి సత్యనారాయణ మాట్లా డుతూ తమ కమిటీ ఏర్పడిన తరువాత నాలుగు సంవ త్సరాలుగా దసరా మహో త్సవాలు నిర్వహిస్తున్నా మని ప్రతీ సంవత్సరం మూడు వేలమందికి అన్నదానం నిర్వ హిస్తున్నామని ఈ సంవత్సరం నాలుగువేల మందికి అన్నప్రసాద విత రణ జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఆధ్యక్షులు, మరాఠీ సంఘ సభ్యులు వికాసరావు పుదాలే, మాట్టాడి పెద పొసయ్య, ముఖ్య సలహాదారులు సంజు రౌతాలే, కమిటీ సభ్యులు వార్డ్ ఇంచార్జి కొండబాబు, శంకర, సోమరాజు, బుచ్చిరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నేతల అక్రమాలకు అడ్డేది

రాజానగరంలో విచ్చల విడిగా అక్రమ గ్రావెల్ తరలింపు. నిత్యం వేలాది లారీలతో టన్నుల కొద్ది ఆక్రమ గ్రావెల్ వివిధ ప్రాంతాలకు తరలింపు.. రాజానగరంలో చెలరేగిపోతున్న కూటమి నేతలు.. ఎక్కడ మట్టి కనిపిస్తే అక్కడ తవ్వుకోవడం..అమ్ముకోవడమే.. తుంగపాడు గ్రామం నుంచి దూళ్ళకు అక్రమ మట్టి తరలింపు.. టిప్పర్ లారీలు ప్రమాద భరితంగావెళుతుండటంతో ప్రజల ప్రాణాలకు భద్రతా లేకుండా పోతుందని గ్రామస్తుల ఆవేదన.. అర్ధరాత్రి మట్టి తరలిస్తున్న లారీలను భూపాలపట్నం గ్రామం లో అడ్డుకొని రోడ్డుపై బేటాయించిన జక్కంపూడి విజయ లక్ష్మి.. మూడు గంటలకు పైగా స్థానిక గ్రామస్తులతో కలిసి నిరసన... ఎమ్మార్వోకు పలుమార్లు ఫోన్ చేసినా స్పందన కరువు... రాజానగరం నియోజక వర్గంలో ప్రజల సంక్షేమం కన్నా ఇసుక మరియు మద్యం ఆదాయం పైనే అధిక ప్రయారిటీ మద్యం షాపులోని వాటాల కోసం జన సైనికులు బహిర్గతంగానే బెదిరింపులు





**రాజానగరం, విశ్వం వాయస్ న్యూస్:** పగలు,రాత్రి అనే తేడా లేకుండా మట్టి,ఇసుకను దోచుకోవడమే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయ లక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం అర్ధరాత్రి రాజానగరం మండలం పాత తుంగపాడు గ్రామం నుండి దూళ్ళ గ్రామా నికి తరలిస్తున్న అక్రమ గ్రావెల్ కు సంబంధిం చిన 8 టిప్పర్ లారీలను భూపాలపట్నం గ్రామం లో స్థానిక గ్రామస్తులతో కలిసి జక్కంపూడి విజయలక్ష్మి అడ్డుకున్నారు. మూడు గంటలకు పైగా స్థానికులతో కలిసి రోడ్డుపై బేటాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు రంగప్రవేశం చేసి సంబంధిత లారీలను పోలీస్ స్టేషన్ తరలించారు.. ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడు స్తుందని,ఉచిత ఇసుక అనే పేరు చెప్పి రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ప్రజలను మభ్య పెడు తూ ఒక యూనిట్ ఇసుక కోసం నేడు వేలాది రూపాయలు వెచ్చించవలసి వస్తుందన్నారు.. రాజానగరం నియోజక వర్గంలో అవినీతి, అక్రమాలు, సహజవనరుల దోపిడీలు, మాదక ధవ్యాలకు నిల యంగా మారిందని, కూటమి నేతలు అధికారాన్ని అడ్డం పెట్టుకుని సహజ వనరుల దోపిడీ, తవ్వకాల్లో వేలాది లారీలతో టన్నుల కొద్ది మట్టిని అక్రమంగా తరలిస్తూ ఎవరైనా ప్రశ్నిస్తే, అధికారం మాదే మమ్మల్ని ఎవరూ ఆపలేరంటూ విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నార న్నారు.. రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం, మహిళలపై జరు గుతున్న హత్యాచారాలపై ప్రభుత్వం ఏటువంటి చర్యలు చేపట్టకపోగా ఇసుక మరియు మద్యం షాపుల మీద వచ్చే ఆదాయం పైనే ఈ ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహిస్తుందన్నారు. ఈ ప్రభుత్వంలో మాటలు కోటలు దాటుతున్నా యని,చేతలు కనీసం గడపలు కూడా దాటడం లేదని ఆమె తీవ్రంగా విమర్శించారు.. ఎవరైతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన, చేస్తున్న అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన వారిని ఇబ్బంది పెట్టే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంద న్నారు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజానగరం నియోజక వర్గంలో అరాచకాలు తప్ప,అభివృద్ధి ఎక్కడ కనబడటం లేదన్నారు. సీతానగరం మండలంలో జన సైనికులు మద్యం షాపులోని వాటాలు కేటాయించాలని లేదంటే మద్యం అమ్మకాలు నిరోధిస్తామని బహిర్గతంగా చెబుతుంటే నియోజకవర్గంలో ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో మనకి స్పష్టంగా అర్థమవుతున్నా యని,వాటాల మీద ఉన్న శ్రద్ధ నియోజకవర్గ ప్రజల సంక్షేమంపై నాయకులకు లేదన్నారు. 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోను ఏప్పుడు కూడా తుంగలోకి తొక్కుతానే ఉంటాడని ఏ రోజున కూడా ఇచ్చిన హామీని అమలు చేసే అలవాటు ఆయనకు లేదన్నారు.. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమం తప్పకుండా అమలు చేసిందని కానీ నేడు ఈ కూటమి ప్రభుత్వము ఏర్పడిన 4 నెలలోనే ప్రజలకు రోత పుట్టించే విధంగా తయారయ్యిందన్నారు... రాజానగరం నియోజక వర్గంలో బాధ్యతయుతంగా వ్యవహరించవలసిన అధికారులందరూ కూటమి ప్రభుత్వానికి తొత్తులుగా పనిచేస్తున్నారని,రాజానగరం తాసిల్దార్ కు పలుమార్లు ఫోన్ చేసినా ఎటువంటి స్పందన లేదని,గతంలో కూడా కలవచర్ల అక్రమ గ్రావెల్ సంఘటనలో కూడా స్పం దించలేదని,ఈ వ్యవహారంలో వాళ్ళకి కూడా ఏదైనా భాగస్వామ్యం ఉందా అనే ప్రశ్న తలెత్తుతుందన్నారు.. ఈ భారీ వాహనాలు తిరగడం వలన గ్రామంలో రోడ్లు ధ్వంసం కావడమే కాకుండా,ఎర్ర మట్టి తరలిస్తున్న టిప్పర్ లారీలు ప్రమాదభరితంగా వెళుతుండటంతో ప్రజల ప్రాణాలకు భద్రతా లేకుండా పోతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాజానగరం నియోజక వర్గంలో తప్పుడు వ్యవహారాలు నడుపుతున్న వారిపై అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పోరాటాలు చేసి వారిని నిలదీసే కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పంతం దుర్గారావు, తోరాటి సోమరాజు, తోరాటి గోవిందు, మరుకుర్తి వెంకటేశ్వరరావు, రత్నారావు, రాజు, సూరిబాబు, కోడి కోట, అడపా అనిల్, శివ, భారీ స్థాయిలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలకు అందుబాటులో ఇసుక


### ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే విధంగా సమగ్ర కార్యాచరణ

### జిల్లా స్థాయి సమీక్ష సమావేశం లో వెల్లడించిన మంత్రి కందుల దుర్గేష్




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే విధంగా సమగ్రమైన కార్యాచరణతో ముందుకు వెళ్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.శనివారం మధ్యాహ్నం రాజమహేంద్ర వరం కలెక్టరేట్లో అధికారులు, తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్యేలతో జరిగిన సమీక్ష స్థాయి సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి,జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో కలిసి మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు .సమావేశంలో ప్రధానంగా ఇసుక పై చర్చ జరిగిందని తెలిపిన మంత్రి దుర్గేష్ సామాన్య ప్రజలకు ఇసుకను అందు బాటులో ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏకాభి ప్రాయానికి వచ్చినట్లు స్పష్టం చేశారు. అదే విధంగా జిల్లా రైతాంగం సమస్యలతో పాటు నీటిపారుదల, పౌర సరఫరాల సమస్యలపై క్షుణ్ణంగా పరిశీ లించి చర్చించామని మంత్రి పేర్కొ న్నారు. అంతేగాక తూర్పు గోదావరి జిల్లాలోని వివిధ నియోజక వర్గాల్లో ఉన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపించే విధంగా జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు దిశా నిర్దేశం చేసినట్టు మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ద్వారా క్షేత్ర స్థాయిలో ఏ విధమైన ఇబ్బందులు తలెత్త కుండా వాటిని అధిగ మించేలా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయిం చామన్నారు. ఈ సంద ర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉపము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించినట్టుగా ఇసుక ప్రతి ఒక్కరికి అందు బాటులో ఉంచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసు కుంటామని మంత్రి తెలిపారు. ఇసుకను అందు బాటులోకి తీసుకొచ్చి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా, ఇల్లు కట్టుకోవాలంటే సామాన్యుడికి ఇబ్బంది లేకుండా ఉండేలా నిర్ణయం తీసుకున్నామ న్నారు.. రాబోయే రోజుల్లో అధికారులు, రాజకీయ నాయకులు సమ న్వయంతో పనిచేసి ప్రజల సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని మంత్రి అభిప్రాయ పడ్డారు.ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా చారిత్రాత్మక నగరం అని పేర్కొం

## బుడమేరు వారియర్స్ పురస్కారం అందుకున్న డాక్టర్ పెంటగట్ల మణికుమార్




**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజా వైద్యశాల 13వ వార్షికోత్సవం శుభసందర్భంగా విజయవాడలోని చిట్టి నగర్లో యస్.వి.పంక్షన్ హాల్లో నిర్వహించిన అవార్డులలో భాగంగా మణి అన్న బ్లడ్ ఆర్మీ సేవా సంస్థ మరియు డికె బ్లడ్ సపోర్ట్ ద్వారా పరోక్షంగా విజయవాడలో వరదలు సమయంలో ఆర్థిక సహాయం చేసి నం దుకు, కరోనా సమయంలో కూడా మణి అన్న బ్లడ్ ఆర్మీ సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. పెంటగట్ల మణికుమార్ అనేక సేవా కార్యక్ర మాలు చేస్తున్నందుకు ఆ సేవలను గుర్తించి అం దులో భాగంగా బుడమేరు వారియర్స్ పుం స్కారం-2024 ను డాక్టర్ వి.శ్రవణ్, విజ యవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి , మాజి మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, టూటౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండలరావు ఇతర ప్రముఖులు చేతులు మీదగా బుడమేరు వారియర్స్ పుర స్కారం అందజేయడం జరిగింది. డా.పెంటగట్ల మణికుమార్ ను పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలియ జేశారు.

ఈ కార్యక్ర మంలో ప్రజా విజయవాడ మెడికల్ ఆఫిసర్ కె.సురేష్ కుమార్, అమరావతి జె.ఎ.సి నాయ కులు బోప్పరాజు వెంకటేశ్వర్లు, టిడిపి పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షుడు యం.యస్ బేగ్, విజ యవాడ సి.పి.యం పార్టీ అధ్యక్షుడు జి.కోటేశ్వ రారావు, హరిహరణ్, పశ్చిమ నియెజక వర్గం జనసేన పార్టీ నాయకులు బి.శంకర్,కొక్కిరిమెట్ల నరహింహ రాజు,లోకా మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా 7వ ర్యాంక్ ను కైవసం చేసుకున్న ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నౌకరి యంగ్ ట్రక్స్ రెండొవ రౌండ్ విభాగంలో ఆల్ ఇండియా లెవెల్ లో కండక్ట్ చేసిన టెస్ట్ లో రాజముండ్రి ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల కు చెందిన విద్యార్థి కొండిపూడి కావ్య ,బి సి ఎ మూడవ సంవత్సరం విద్యార్థి కైవసం చేసుకున్నారు అదే విభాగం లో 45 ,91 ,136 ,547 ,939 ర్యాంకులను కూడా విద్యార్థులు సాధించారు.ఈ విజయాలను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి విజయాలు విద్యార్థుల భవిష్యత్తుపురోగతికి ఎంతగానో దోహత పడతాయని ఇలాంటి మరెన్నో విజయాలను సాధించి విద్యార్థి జీవితాన్ని సార్థకం చేసుకోవాలని కొనియాడారు. నౌకరి సంస్థవారు కండక్ట్ చేసిన ఈ టెస్ట్ నందు టాప్ 20 ర్యాంకులను కైవసం చేసుకున్న విద్యార్థులకు 10000 /- కాష్ అవార్డులను మరియు టాప్ 100 లోపు రాంక్ సాధించిన విద్యార్థులకు 1000 /- విలువ కలిగిన గిఫ్ట్ వోచర్లు ను బహుకరించారు. ఈ టెస్ట్ నందు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వివిధ విభాగాలకు చెందిన సేల్స్, ఆపరేషన్స్ నందు సంస్థను బేస్ చేసుకుని ఉన్న ఆర్గనైసేషన్స్ లో కొలువును ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా డిగ్రీ అండ్ పీజీ కళాశాల సెక్రటరీ డా.సుగుణ, అకాడమిక్ డైరెక్టర్ డా.నాయుడు మరియు కళాశాల ప్రిన్సిపాల్ రెహమాన్ విద్యార్థులను వారి తల్లితండ్రులను అభినందించారు.

## ఆదిరెడ్డి రాజకీయాల్లో మరింత రాణించాలి: నీరుకొండ



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం అర్బన్ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి ఆదిరెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజకీయాల్లో మరింత రాణించాలన్నారు. శనివారం రాజమహేంద్రవరంలో ఆదిరెడ్డి వాసును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. భవిష్యత్తులో ఆదిరెడ్డి రాజకీయాల్లో చక్కగా రాణిస్తూ ఉన్నత పదవులు అధిరోహించాలని, అదేవిధంగా రాజమహేంద్రవరం అభివృద్ధిలో ఆదిరెడ్డి మార్కు చూపించాలని ఆకాంక్షించారు.

అదేవిధంగా పలువురు ఎన్డిఏ నాయకులు ఆదిరెడ్డిని కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం ఆదిరెడ్డి పలువుడ్ని ఆప్యాయతగా అలింగనం చేసుకుంటూ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# మరో మూడేళ్లు ఆడుతా: ధోనీ

చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) అభిమానులకు ఆ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ గుడ్ న్యూస్ చెప్పాడు. ఐపీఎల్ 2025 సీజన్ ఆడుతానని స్పష్టం చేశాడు. అంతేకాకుండా వచ్చే మూడేళ్లు ఆడుతానని, ఆటను ఆస్వాదిస్తానని ట్రిపుల్ ధమాకా అందించాడు. ఐపీఎల్ కోసం ఫిట్‌నెస్‌పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్లు కూడా తెలిపాడు. ఇక ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలం నేపథ్యంలో ధోనీ ఆడటంపై అనేక వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ధోనీ ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతున్నాడని, వికెట్ కీపింగ్ చేయడంలో ఇబ్బంది పడుతున్నాడనే కథనాలు వచ్చాయి. మరోవైపు సీఎస్‌కే మేనేజ్‌మెంట్ కూడా ధోనీ నుంచి స్పష్టమైన సమాచారం రాలేదని చెప్పడంతో అతను ఐపీఎల్‌కు దూరమవుతాడని అంతా అనుకున్నారు. కానీ తాజాగా ధోనీ ఓ కార్యక్రమంలో ఈ వార్తలకు చెక్ పెట్టాడు.'ఆటను ఆస్వాదిస్తూ ఆడితే జట్టుకు, వ్యక్తిగతంగాను ప్రయోజనం ఎక్కువగా ఉంటుంది. ఇకపై నేను క్రికెట్‌ను మరింత ఆస్వాదించాలని అనుకుంటున్నాను. ప్రొఫెషనల్ క్రికెట్ ఆడేవారు ఎల్లవేళలా ఆటను ఆస్వాదించడం చాలా కష్టం. కానీ, నేను మాత్రం అలా ఉండకుండా ఆటను ఆస్వాదించాలని నిర్ణయించుకున్నా. అయితే ఇది చాలా కష్టమైన పనే. కమిట్‌మెంట్స్, భావోద్వేగాలు మిళితమై ఉంటాయి. వీటన్నింటినీ పక్కనపెట్టేసి రాబోయే కొన్నేళ్లు ఆటను ఆస్వాదిస్తా. అందుకోసం గత తొమ్మిది నెలలుగా ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టాను. ఐపీఎల్‌లో కేవలం రెండున్నర నెలలు మాత్రమే ఆడుతా. అందుకోసం పక్కాగా ప్లాన్ చేసుకోవాలి. అదే సమయంలో వ్యక్తిగతంగానూ జీవితాన్ని గడపాలి.'అని ధోనీ వెల్లడించాడు.మహేంద్ర సింగ్ ధోనీ కోసమే చెన్నై సూపర్ కింగ్స్ ఓ పాత రూల్‌ను మళ్లీ ప్రవేశ పెట్టేలా బీసీసీఐపై ఒత్తిడి తీసుకొచ్చింది. బీసీసీఐ కూడా ధోనీకి ఉన్నక్రేజ్ నేపథ్యంలో వారి డిమాండ్‌కు అంగీకరించింది. అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమై ఐదేళ్లు పూర్తి చేసుకున్న భారత ఆటగాళ్లను అనామక ప్లేయర్లుగా పరిగణించి రిటైన్ చేసుకునే రూల్‌ను బీసీసీఐ మళ్లీ ప్రవేశపెట్టింది. 2018 ఐపీఎల్ మెగా వేలం వరకు ఈ రూల్ అమల్లో ఉండగా.. ఐపీఎల్ 2022 మెగా వేలం సమయంలో తీసేసారు. 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్ మ్యాచ్ అనంతరం ధోనీ మళ్లీ అంతర్జాతీయ క్రికెట్ ఆడలేదు. దాంతో చెన్నై సూపర్ కింగ్స్ అతన్ని అనామక ప్లేయర్‌గా రూ. 4 కోట్లకే రిటైన్ చేసుకోనుంది. అక్టోబర్ 31లోపు రిటెన్షన్ లిస్ట్‌ను అందజేయాలని ఫ్రాంచైజీలను బీసీసీఐ ఆదేశించింది. నవంబర్ 30న మెగా వేలం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# ఇంగ్లండ్‌పై పాకిస్థాన్ ఘన విజయం



సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌ను పాకిస్థాన్ 2-1తో కైవసం చేసుకుంది. రావల్పిండి వేదికగా శనివారం ముగిసిన మూడో టెస్ట్‌లో పాకిస్థాన్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 36 పరుగుల లక్ష్యాన్ని 3.1 ఓవర్లలోనే వికెట్ నష్టానికి చేధించి సునాయస విజయాన్నందుకుంది. అంతకుముందు 24/3 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 37.2 ఓవర్లలో 112 పరుగులకు కుప్పకూలింది. జోరూట్(33), హ్యారీ బ్రూక్(26) టాప్ స్కోరర్లుగా నిలిచారు. పాకిస్థాన్ బౌలర్లలో నోమన్ అలీ(6/42), సాజిద్ ఖాన్(4/69) ఇంగ్లండ్ పతనాన్ని శాసించారు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 267 పరుగులకు ఆలౌటైంది. జామీ స్మిత్(119 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో 89), బెన్ డక్కెట్(84 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 52) హాఫ్ సెంచరీలతో రాణించారు. పాక్ బౌలర్లలో సాజిద్ ఖాన్(6/128) ఆరు వికెట్లతో సత్తా చాటగా.. నోమన్ అలీ(3/88) మూడు వికెట్లు తీసాడు. అనంతరం పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 344 పరుగులు చేసింది. సౌద్ షకీల్(223 బంతుల్లో 5 ఫోర్లతో 134) సెంచరీతో రాణించగా.. నోమన్ అలీ(45) కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఇంగ్లండ్ బౌలర్లలో రెహాన్ అహ్మద్ నాలుగు వికెట్లు తీయగా.. షోయబ్ బషీర్ మూడు వికెట్లు, గస్ అట్కిన్సన్ రెండు వికెట్లు పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్‌కు 77 పరుగుల ఆధిక్యం లభించింది. ఈ సిరీస్‌ను ఓటమితో ప్రారంభించిన పాకిస్థాన్.. తర్వాత వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిచి సిరీస్ కైవసం చేసుకుంది.

# అతని వల్లే గెలిచాం

## టామ్ లాథమ్

మిచెల్ సాంట్నర్ అసాధారణ ప్రదర్శనతో విజయం సాధించామని న్యూజిలాండ్ కెప్టెన్ టామ్ లాథమ్ అన్నాడు. భారత్‌తో పుణె వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో న్యూజిలాండ్ 113 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో మూడు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే కైవసం చేసుకుంది. తద్వారా టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే భారత్ గడ్డపై తొలి సిరీస్ గెలిచింది. ఈ విజయంపై టామ్ లాథమ్ సంతోషం వ్యక్తం చేశాడు. 'ఈ



విజయం ప్రత్యేక అనుభూతినిస్తోంది. సిరీస్ గెలవడం చాలా గర్వంగా ఉంది. సమష్టి ప్రదర్శనతో ఈ విజయం సాధ్యమైంది. తొలి ఇన్నింగ్స్‌లో పరుగులు చేయడం కలిసొచ్చింది. మిచెల్ సాంట్నర్ అసాధారణ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అతనో అద్భుతమైన స్పిన్నర్. అసాధారణ బౌలింగ్‌తో విజయాన్నందించాడు. ఈ విజయం క్రెడిట్ అతనిదే. మా బెసిక్స్‌కు కటుబడి ఆడాం. పిచ్ చాలా భిన్నంగా ఉంది. పరిస్థితులను అందుపుచ్చుకొని అందుకు తగ్గట్లు బ్యాటింగ్, బౌలింగ్ చేశాం. గ్లేన్ ఫిలిప్స్ విలువైన పరుగులు చేశాడు. టీమిండియా గట్టిగా పోరాడుతుందని అంచనా వేసాం. కానీ మేం కావాల్సిన బ్రేక్‌త్రూస్ అందుకున్నాం. చివరి రెండు వికెట్ల కోసం కాస్త కష్టపడాల్సి వచ్చింది. కానీ టీమ్ అద్భుతమైన క్యాచ్‌తో విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.'అని టామ్ లాథమ్ చెప్పుకొచ్చాడు. న్యూజిలాండ్ విధించిన 359 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా 60.2 ఓవర్లలో 245 పరుగులకు ఆలౌటైంది. యశస్వి జైస్వాల్(65 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 77) హాఫ్ సెంచరీతో రాణించగా.. రవీంద్ర జడేజా(84 బంతుల్లో 2 ఫోర్లతో 42) పర్వాలేదనిపించాడు.న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్(6/104) ఆరు వికెట్లతో మరోసారి భారత్ పతనాన్ని శాసించాడు. ఆజామ్ పటేల్‌కు రెండు వికెట్లు దక్కగా.. గ్లేన్ ఫిలిప్స్‌కు ఓ వికెట్ దక్కింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 259 పరుగులు చేయగా.. అనంతరం భారత్.. తొలి ఇన్నింగ్స్‌లో 156 పరుగులకు కుప్పకూలింది. 103 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్.. రెండో ఇన్నింగ్స్‌లో 255 పరుగులు చేసింది.

# ఉత్కంఠ పోరులో తలైవాస్‌పై పట్నా పైరేట్స్ విజయం

## ఒంటి చేత్తో గెలిపించిన దేవాంక్



**హైదరాబాద్:** పట్నా పైరేట్స్ స్టార్ రెయిడర్ దేవాంక్ కండ్లుచెదిరే కూతతో రికార్డులు తిరగరాశాడు. కూతకెళ్లి ఏకంగా 25 పాయింట్లు సాధించిన దేవాంక్ ఒంటిచేత్తో మూడు సార్లు చాంపియన్ పట్నా పైరేట్స్‌కు ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో తొలి విజయం అందించాడు. హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన తొలి మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్‌పై పట్నా పైరేట్స్ 42-40తో ఉత్కంఠ విజయం సాధించింది. మ్యాచ్‌లో ఆది నుంచి ఆధిక్యంలో కొనాసాగిన తమిళ్ తలైవాస్ హ్యాట్రిక్ విజయం దిశగా సాగింది. కానీ కీలక సమయంలో తలైవాస్‌ను ఆలౌట్ చేసిన దేవాంక్.. పట్నా పైరేట్స్‌ను గెలుపు పట్టాలెక్కించాడు. పట్నా పైరేట్స్ తరఫున ఆల్‌రౌండర్ అనికెత్ (4 పాయింట్లు), గుర్దీప్ (2 పాయింట్లు), సందీప్ (2 పాయింట్లు) మెరిశారు. తమిళ్ తలైవాస్ రెయిడర్ నరేందర్ ఖండోలా (15 పాయింట్లు), సచిన్ (6 పాయింట్లు) సహా డిఫెండర్ నితేశ్ (4 పాయింట్లు) మెరిసినా.. ఆ జట్టుకు సీజన్లో తొలి పరాజయం తప్పలేదు.

**తలైవాస్ జోరు :**

తమిళ్ తలైవాస్ వరుసగా మూడో మ్యాచ్‌లో జోరు చూపించింది. తలైవాస్, పట్నా పైరేట్స్ తొలి రెయిడ్‌లోనే పాయింట్ల ఖాతా తెరిచినా.. ఆ తర్వాత తలైవాస్ జోరందుకుంది. తలైవాస్ రెయిడర్లకు డిఫెండర్లు సైతం జత కలవటంతో పట్నా పైరేట్స్‌కు చిక్కులు తప్పలేదు. తొలి 20 నిమిషాల ఆట అనంతరం తమిళ్ తలైవాస్ 5 పాయింట్ల ఆధిక్యం సాధించింది. నరేందర్ సూపర్ టెన్‌తో కూతలో చెలరేగగా.. డిఫెండర్ నితేశ్ నాలుగు ట్యాకిల్స్‌తో మెరిశాడు. దీంతో తలైవాస్ 23-18లో పట్నా పైరేట్స్‌పై పైచేయి సాధించింది. పైరేట్స్ తరఫున దేవాంక్ 11 రెయిడ్ పాయింట్లతో మెరిసినా.. డిఫెన్స్‌లో పైరేట్స్ తేలిపోయింది. కూతలో తలైవాస్ కంటే మెరుగ్గా రాణించినా.. ట్యాకిల్స్‌లో వెనుకంజ వేయటంతో ఆధిక్యం కోల్పోవాల్సి వచ్చింది.ద్వితీయార్థంలోనూ తమిళ్ తలైవాస్ ఆధిక్యం కొనసాగించింది. కానీ ఆట మరో ఆరు నిమిషాల్లో ముగుస్తుందనగా మ్యాచ్ మలుపు తిరిగింది. కండ్లుచెదిరే కూతతో ఒంటరి పోరాటం చేసిన పైరేట్స్ రెయిడర్ దేవాంక్ 34వ నిమిషంలో సూపర్ రెయిడ్‌తో చెలరేగాడు. తలైవాస్ మ్యాట్‌పై నలుగురు ఆటగాళ్లను అవుట్ చేయటంతో పాటు ఆ జట్టును ఆలౌట్ చేశాడు. దీంతో నాలుగు పాయింట్ల వెనుకంజ నుంచి పైరేట్స్ ఏకంగా ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆఖరు ఐదు నిమిషాల్లో ఆధిక్యం నిలుపుకున్న పైరేట్స్ సీజన్లో తొలి విజయం సాధించింది. మ్యాచ్‌లో మెజార్టీ భాగం ఆధిక్యంలో నిలిచిన తలైవాస్ ఒక్క ఆలౌట్‌తో కుదేలైంది. ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో మూడు మ్యాచుల్లో తలైవాస్‌కు ఇది తొలి పరాజయం.

# ఆహా జడేజా.. వాటే బాల్..
# బిత్తరపోయిన బ్లండెల్!



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా స్టన్నింగ్ బాల్‌తో ఆకట్టుకున్నాడు. న్యూజిలాండ్‌తో పుణె వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో జడేజా కళ్లు చెదిరే బంతితో టామ్ బ్లండెల్(41)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచిన అతన్ని స్టన్నింగ్ డెలివరీతో పెవిలియన్ చేర్చాడు. జడేజా వేసిన ఈ బంతికి టామ్ బ్లండెల్ నోరెళ్లబెట్టాడు. అలా ఎలా బంతి మిస్సైందని ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. జడేజా వేసిన 60వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ మూడో బంతిని రౌండ్ ద వికెట్ వేయగా.. బ్లండెల్ డిఫెండ్ చేసే ప్రయత్నం చేశాడు. కానీ మిస్సైన బంతి.. బ్యాట్, ప్యాడ్ గ్యాప్‌లో నుంచి దూసుకెళ్లి మిడిల్ స్టంప్‌ను లేపేసింది.ఈ మ్యాచ్‌లో జడేజాకు ఇదే తొలి వికెట్ కావడం విశేషం. ప్రస్తుతం ఈ వికెట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. 198/5 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 69.4 ఓవర్లలో 255 పరుగులు చేసింది. టామ్ లాథమ్(133 బంతుల్లో 10 ఫోర్లతో 86) హాఫ్ సెంచరీతో రాణించగా.. టామ్ బ్లండెల్(41), గ్లెన్ ఫిలిప్స్(48 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్(4/56) నాలుగు వికెట్లు తీయగా.. రవిచంద్రన్ అశ్విన్ రెండు, రవీంద్ర జడేజా మూడు వికెట్లు పడగొట్టారు. భారత్ ముందు 359 పరుగుల భారీ లక్ష్యం నమోదైంది. తొలి ఇన్నింగ్స్‌లో 259 పరుగులు చేసిన న్యూజిలాండ్ .. భారత్‌ను 156 పరుగులకే ఆలౌట్ చేసి 103 పరుగుల భారీ ఆధిక్యాన్ని అందుకుంది.

# ధోనీ తరహాలో నో లుక్ రనౌట్..!



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా స్టన్నింగ్ ఫీల్డింగ్‌తో ఆకట్టుకున్నాడు. న్యూజిలాండ్‌తో పుణె వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో జడేజా.. కళ్లు చెదిరే రనౌట్‌తో ఔరా అనిపించాడు. టీమిండియా దిగ్గజ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీ తరహాలో నో లుక్ రనౌట్ చేశాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. జడేజా సూపర్ రనౌట్‌కు విలియమ్ ఓ రూర్కీ(0) ఆఖరి వికెట్‌గా పెవిలియన్ చేరాడు. న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్ సందర్భంగా జడేజా వేసిన 70వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. జడేజా వేసిన ఈ ఓవర్ నాలుగో బంతిని గ్లేన్ ఫిలిప్స్ బ్యాక్‌ఫుట్ షాట్‌తో కవర్స్ వైపు ఆడగా.. వాషింగ్టన్ చాలా లేజీగా బంతిని అందుకున్నాడు. బంతి తన దగ్గరకు వచ్చేవరకు ఆగాడు. ఇది చూసిన ఫిలిప్స్... క్విక్ డబుల్‌కు ప్రయత్నం చేశాడు. దాంతో బంతిని అందుకున్న సుందర్.. నాన్‌స్ట్రైకర్‌వైపు విసిరాడు. బంతిని అందుకున్న జడేజా.. వికెట్ల వైపు చూడకుండా బంతిని విసిరాడు.బంతి వికెట్లను తాకగా.. జడేజా డౌట్‌ఫుల్‌గా అప్పీల్ చేశాడు. రీప్లేలో విలియమ్ ఓ రూర్కీ క్రీజులోకి రాలేదని తేలింది. దాంతో థర్డ్ అంపైర్ ఔట్‌గా ప్రకటించాడు. జడేజా నో లుక్ రనౌట్ మహేంద్ర సింగ్ ధోనీని గుర్తు చేసింది. ఈ రనౌట్‌పై నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్ చేస్తున్నారు. ధోనీ శిష్యుడా మజాకా! అంటూ కామెంట్ చేస్తున్నారు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 259 పరుగులు చేసింది. డెవాన్ కాన్వే(141 బంతుల్లో 11 ఫోర్లతో 76), రచిన్ రవీంద్ర(105 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 65) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్(7/59), రవిచంద్రన్ అశ్విన్(3/64) కివీస్ పతనాన్ని శాసించారు. అనంతరం భారత్.. తొలి ఇన్నింగ్స్‌లో 156 పరుగులకు కుప్పకూలింది. న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్(7/53) స్టన్నింగ్ బౌలింగ్‌తో టీమిండియా పతనాన్ని శాసించాడు. గ్లేన్ ఫిలిప్స్ 2 వికెట్లు తీయగా.. టీమ్ సౌథీ ఓ వికెట్ పడగొట్టాడు. భారత బ్యాటర్లలో రవీంద్ర జడేజా(38), యశస్వి జైస్వాల్(30), శుభ్‌మన్ గిల్(30) టాప్ స్కోరర్లుగా నిలిచారు.

# అంపైర్‌పై కన్నెర్ర చేసిన విరాట్ కోహ్లీ



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. న్యూజిలాండ్‌తో పుణె వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో విరాట్ కోహ్లీ ఫీల్డ్ అంపైర్ రిచర్డ్ ఇల్లింగ్ వర్త్‌పై కన్నెర్ర చేశాడు. తన వికెట్ విషయంలో అంపైర్ తప్పిదం చేశాడనే భావనతో ఆగ్రహంగా మైదానాన్ని వీడాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. మూడో రోజు ఆటలో టీమిండియా రెండో ఇన్నింగ్స్ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో పేలవ షాట్‌తో ఫుల్‌టాస్‌కు క్లీన్ బౌల్డ్ అయిన విరాట్ కోహ్లీ.. రెండో ఇన్నింగ్స్‌లో నిలకడగా బ్యాటింగ్ చేశాడు. 40 బంతుల్లో 2 ఫోర్లతో 17 పరుగులతో క్రీజులో సెట్ అయినట్లు కనిపించాడు. కానీ మరోసారి మిచెల్ సాంట్నర్ అతన్ని వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు.సాంట్నర్ వేసిన 29వ ఓవర్ చివరి బంతిని కోహ్లీ డిఫెన్స్ చేసే ప్రయత్నం చేశాడు. కానీ బ్యాట్‌ను మిస్సైన బంతి ప్యాడ్లను తాకగా.. న్యూజిలాండ్ బ్యాటర్లు గట్టిగా అప్పీల్ చేశారు. ఫీల్డ్ అంపైర్ రిచర్డ్ ఇల్లింగ్ వర్త్ ఔటిచ్చాడు. వెంటనే కోహ్లీ రివ్యూ కోరాడు. బంతి లెగ్ స్టంప్‌ను మిస్సవుతుందనే ఆత్మవిశ్వాసంతో రివ్యూ తీసుకున్నాడు. కానీ రీప్లేలో బంతి లెగ్ స్టంప్‌ను కొంచెం తాకుతున్నట్లుగా కనిపించి అంపైర్స్ కాల్‌గా తేలింది. ఫీల్డ్ అంపైర్ ఔటివ్వడంతో కోహ్లీ పెవిలియన్ బాట పట్టాల్సి

# జాతీయ ఉద్యమకారుడు గణేష్ శంకర్

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న గణేష్ శంకర్ ప్రజా జీవితం పట్ల, జర్నలిజం పట్ల ఆసక్తి కలిగి జాతీయ ఉద్యమ పట్ల ఆకర్షితుడయ్యాడని విశ్వహిందూ పరిషత్ నాయకులు రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గణేష్ శంకర్ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1890 అక్టోబర్ 26న జన్మించిన గణేష్ శంకర్ సహాయ నిరాకరణ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. హెూం రూల్ ఉద్యమానికి నాయకత్వం వహించారని అన్నారు. భగత్ సింగ్ కు సన్నిహిత మిత్రుడైన గణేష్ శంకర్ సత్యాగ్రహ ఉద్యమానికి నాయకత్వం వహించారని అన్నారు. ఉద్యమకారుడుగా ఐదుసార్లు జైలు శిక్ష అనుభవించారని పట్నాయక్ తెలిపారు .ఈ కార్యక్రమంలో నగర శాఖ అధ్యక్షులు రాజా, భానుజీ రావు, కొమ్మూరి శ్రీనివాసరావు, అడబాల రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** టీడీపీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని కాకినాడ రూరల్ కో కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి)కోరారు. కాకినాడ రూరల్ నామం గ్రామంలో కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రాందేవు సీతయ్య దొర ఆధ్వర్యంలో నిర్వహించిన టిడిపి సభ్యత నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రమణయ్యపేట గైగలపాడు నంది బొమ్మ సెంటర్ లో కూడా సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కటకంశెట్టి ప్రభాకర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మీద ఉన్న నమ్మకంతో యువత పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదులు చేసుకుంటున్నారని, వైఎస్ఆర్సీపీ పార్టీ నుండి కూడా చాలా మంది టీడీపీ పార్టీ లో జాయిన్ అవుతున్నారని అన్నారు.పార్టీ సభ్యత్వం తీసుకుంటే ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా వస్తుందని. మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలకు పెంచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో మందారపు చిట్టిబాబు, పాలిక నాగరాజు, వాసంశెట్టి మురళీ, పాలిక శ్రీను, గుబ్బల అప్పారావు, కుసుపూడి శివ, పెంకే వెంకటేస్వరరావు, రాయుడు చంద్ర రావు, కేత కమల, పాలిక రామ్మోహన్ రావు, మట్టా ప్రకాష్ గౌడ్, కౌజు నెహ్రూ, ఏటుకూరు నాగమణి, కొల్లబత్తుల అప్పారావు, కంచుమర్తి లావణ్య, రుత్తల రవి, కందికట్ల భూషణం, కర్రి శ్రీను తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సినీ వాయిస్

## ఉస్తాద్ భగత్ సింగ్.. మరో ట్విస్ట్ ఇచ్చారుగా..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఇప్పటికే 30 శాతం ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ అయ్యింది. అయితే పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయా ణం కారణంగా ఈ మూవీ షూటింగ్ కొంత కాలం వాయిదా పడింది. 2025లో మరల 'ఉస్తాద్ భగత్ సింగ్' రెగ్యులర్ షూట్ స్టార్ట్ అయ్యే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమా తమిళంలో ఇళయ దళపతి విజయ్ హీరోగా తెరకెక్కిన 'తెరి' కి రీమేక్ అనే ప్రచారం నడిచింది. ఆ సినిమాలోని మెయిన్ పాయింట్ తీసుకొని హరీష్ శంకర్ తనదైన శైలిలో పవన్ కళ్యాణ్ కి సరిపోయే విధంగా మార్పులు చేసినట్లు టాక్ వినిపించింది. ఇదిలా ఉంటే తాజాగా రచయి త, దర్శకుడు దశరథ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' మూవీ గురించి క్లారిటీ ఇచ్చారు. ఇది 'తెరి' చిత్రానికి రీమేక్ కాదని ఓ ఇంటర్వ్యూలో తెలియజేశారు. ఈ సినిమాకి దశరథ్ స్క్రీన్ ప్లే అందించారు. ఈ నేపథ్యంలోనే 'ఉస్తాద్ భగత్ సింగ్' కథ కంప్లీట్ డిఫరెంట్‌గా ఉండబోతుందని ఆయన తెలియజేశారు. అయితే 'తెరి' మూవీకి పవన్ కళ్యాణ్ చిత్రంతో కొంత సారూప్యత ఉండటం వల్ల రీమేక్ అనే ప్రచారం తెరపైకి వచ్చిందని అన్నారు. కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదని క్లారిటీ ఇచ్చారు. సోషల్ మీడియాలో జరిగిన ప్రచారం వలన అందరికి తప్పుగా సమాచారం కమ్యూనికేట్ అయిందని తెలి పారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' పూర్తిగా పవన్ కళ్యాణ్ స్టైల్‌లో ఉంటుందని అన్నారు. ప్రేక్షకులు పవర్‌స్టార్‌ని ఎలా అయితే చూడాలని అనుకుంటున్నారో అన్ని అంశాలు ఈ చిత్రంలో పుష్కలంగా ఉంటాయని స్పష్టం చేశారు. ఫ్యాన్స్ విజిల్స్ వేసే సీక్వెన్స్ ఈ సినిమాలో చాలా ఉంటాయి అని పేర్కొన్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీ బ్యాక్ డ్రాప్ కథాంశంతో ఈ చిత్రం ఉండబోతుందని తెలుస్తోంది. అశుతోష్ రాణా ఈ సినిమాలో ప్రతినాయకుడిగా నటించారు. శ్రీలీల హీరోయిన్ గా చేసింది. 2025 ఆఖరిలో ఈ మూవీ థియేటర్స్ లోకి వచ్చే అవకాశం ఉంది.

## బికినీ షోతో కుర్రకారులో టెంపర్ పుట్టిస్తున్న తేజస్వీ మదివాడ



మత్తెక్కించే అందాలతో కుర్రకారును టెంప్ట్ చేస్తుంది తేజస్వీ మదివాడ. అందాల వడ్డింపులో ఈ బ్యూటీ చేస్తున్న రచ్చ అంతా ఇంతా కాదు. పరువాలన్నీ ప్రదర్శించేస్తూ పిచ్చెక్కించేస్తోంది. సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లలో నటిస్తూ అలరిస్తుంది. తాజా గా సోషల్ మీడియాలో సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి. బికినీ అందాలతో కుర్రకారును టెంప్ట్ చేస్తుంది తేజస్వీ మదివాడ అందాల వడ్డింపులో ఈ బ్యూటీ ఏ మాత్రం తగ్గడం లేదు. హద్దులన్నీ పక్కన పెట్టేసి రెచ్చిపోతుంది తాజాగా బికినీలో ఈ బ్యూటీ సోకులన్నీ ప్రదర్శించేస్తూ రచ్చ చేస్తుంది. ముద్దుగుమ్మ హాట్ షోకు నెటిజన్లు ఫిదా అవుతూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. సినిమాలతో పాటు తేజస్వి పలు వెబ్ సిరీస్‌లలో కూడా నటించారు. డిజిటల్ మీడియా ద్వారా తేజస్వి కొత్త తరహా పాత్ర ల్లో నటిస్తూ, వెబ్ ఆడియన్స్‌ను ఆకట్టుకున్నారు 2017లో, తేజస్వి "బిగ్ బాస్ తెలుగు" రియాలిటీ షోలో పాల్గొనడం ద్వారా మరింత పాపులారిటీ సాధించారు. బిగ్ బాస్ ద్వారా వచ్చిన పాపులారిటీ ఆమెకు సినిమాల్లో మరియు వెబ్ సిరీస్‌లలో కొత్త అవకా శాలు తెచ్చి పెట్టింది. తేజస్వి పలు సినిమాలలో నటించి ప్రేక్షకుల మన్నన పొందారు. ముఖ్యంగా "మనం," "కేరింత," మరియు "హార్ట్ ఎటాక్" లాంటి సిని మాలలో సపోర్టింగ్ పాత్రలు పోషించి మంచి గుర్తింపు పొందారు.

## పుష్ప 2 ఆల్‌టైం రికార్డు




దేశ వ్యాప్తంగా ఉన్న సినిమా అభిమానులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్న చిత్రాలు కొన్ని ఉన్నాయి. అందులో 'పుష్ప ది రూల్' (పుష్ప 2) ఒకటి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ.. గతంలో వచ్చి ఇండియా మొత్తాన్ని ఓ ఊపు ఊపేసిన 'పుష్ప ది రైజ్'కు సీక్వెల్‌గా రాబోతున్న విషయం తెలిసిందే. దీంతో ఈ చిత్రంపై హైప్ గణనీయంగా పెరుగుతూనే ఉంటోంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తోన్న పాన్ ఇండియా మూవీనే 'పుష్ప ది రూల్'. మిగిలిన దాన్ని కూడా వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు వేగంగా చేయాలన్నారు.

## దివాలీ ముందే వారసుడిని పరిచయం చేస్తున్నారా?



నందమూరి ఫ్యామిలీతో దర్శకుడు వై.వివిఎస్ చౌదరి బాండింగ్ ఎంతో ప్రత్యేక మైనది. స్వర్గీయ నందమూరి తారాక రామారావు స్ఫూర్తితో ఇండస్ట్రీకి వచ్చి సక్సెస్ అయిన దర్శకుడు ఆయన. ముఖ్యంగా హరికృష్ణకి ఆయన ఎలాంటి విజయాలు ఇచ్చాడో తెలిసిందే. తాజాగా నందమూరి నాలుగో తరం వారసుడు బాధ్యతలు కూడా చౌదరి తీసుకున్న సంగతి తెలిసిందే. హరికృష్ణ మనవడు, జానకీరామ్ కుమారుడిని వై.వివిఎస్ చౌదరి హీరోగా పరిచయం చేస్తున్నాడు. అయితే ఇంతవరకూ అతడిని మీడియా ముందుకు తీసుకురాలేదు. అలేగే ఎలాంటి ప్రీ లుక్ కూడా రిలీజ్ చేయలేదు. దీంతో నందమూరి అభిమానులంతా ఆ వారసుడు ఎలా ఉంటాడు? అనే ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తున్నారు. అందుకోసం చౌదరి ప్రత్యేకంగా డేట్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. దీపావళికి ముందే అక్టోబర్ 30న హీరో కి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ వదలాలని చూస్తున్నారుట. ఈ లుక్ని చాలా ప్రత్యేకంగా డిజైన్ చేయించారుట. నందమూరి అభి మానుల్లో పునకాలు నింపేలా ఆ లుక్ ఉంటుందని గెస్సింగ్ తెరపైకి వస్తున్నాయి. చౌదరి సినిమాలో హీరో అంటే ఎలా ఉంటాడు? అన్నది గెస్ చేయడం కష్టం. ఆయన కంటెంట్ ని లుక్ వదులుతుంటాడు. మరి ఈ వారసుడి కోసం సాఫ్ట్ కంటెంట్ ని తీసుకున్నాడా? లేక తనదైన మార్క్ ఫ్యామిలీ హీరోలా లాంచ్ చేస్తున్నాడా? అన్నది చూడాలి. ఫస్ట్ లుక్ అనంతరం కొంత వరకూ క్లారిటీ వస్తుంది. వై.వి.ఎస్ చౌదరి చాలా కాలం తర్వాత చేస్తోన్న సినిమా ఇది. ఆయన చివరి సినిమా రేయ్. అది డిజాస్టర్ అయింది. దీంతో దశాబ్దం పాటు ఇండస్ట్రీలో కనిపించలేదు. మళ్లీ చాలా గ్యాప్ తీసుకుని స్టోరీ సిద్ధం చేసుకుని తెరపైకి వచ్చాడు. ఈ గ్యాప్లో ఇండస్ట్రీలో ఎన్నో మార్పులొచ్చాయి. ఇండస్ట్రీ ట్రెండ్ మారింది. వాటన్నింటికీ తగ్గట్టే అతడు మారినట్లు కనిపిస్తోంది. ఆయనలో కసి పట్టుదల చూస్తుంటే ఈసారి గట్టిగానే కొట్టేలా కనిపిస్తున్నాడు. ఈ సినిమా ఫస్ట్ క్లాస్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు. కీరవాణి, చంద్రబోస్, సాయిమాధవ్ బుర్రా లాంటి వారు ప్రాజెక్ట్ లో భాగమవ్వడం విశేషం.

## దేవర మీరు మెచ్చిన ఫుల్ సాంగ్ వచ్చేసింది



యంగ్ టైగర్ ఎన్టీఆర్ 'దేవర' చిత్రంలోని 'చుట్టమల్లే' పాట ఎంతటి పెద్ద విజయాన్ని సాధించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ పాట విడుదలైన మొదటి సాంగ్ తో పోలిస్తే ఇంకా ఎక్కువ ఆదరణ పొందింది. ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసేలా ఈ పాట జాన్వీ కపూర్ గ్లామర్ మరియు సంగీతంతో కూడుకున్న ప్రత్యేకతలతో ఎంతోమందిని ఆకట్టుకుంది. సామాజిక మాధ్యమాల్లో ఈ పాట పెద్ద ఎత్తున ట్రెండ్ అవుతూ, యూట్యూబ్‌లో కొన్ని రోజుల్లోనే లక్షల వ్యూస్‌ను సొంతం చేసుకుంది. ఇక ఈ పాట ఫుల్ వీడియోను రిలీజ్ చేశారు. పాటలో జాన్వీ అందం ఎన్టీఆర్ స్టెప్పులు హైలెట్ గా నిలిచాయి. ఇక అనిరుధ్ మెలోడీ ట్యూన్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. నిమిషాల్లోనే ఈ ఫుల్ వీడియో సాంగ్ యూట్యూబ్ టాప్ ట్రేండింగ్ లిస్ట్ లో చేరిపోయింది. ఈ పాటకు సంబంధించి వచ్చిన వివిధ రీల్స్ కూడా వైరల్ అయ్యాయి. ఇక ఆ మధ్య ఈ పాట ఇంగ్లీష్ వెర్షన్ కూడా ట్రెండ్ అయ్యింది. ఓ విదేశీయుల బృందం ఈ పాటను ఇంగ్లీష్‌లో పునర్నిర్మించారు. అందులో ఫారినర్స్ జంటతో వీడియో షూట్ చేయడం, హాలీవుడ్ పాప్ పాటలను తలపించేలా పాటను రూపొందించడం ప్రత్యేకతగా మారింది. మొదటి పల్లవి తెలుగులో ఉండగా, తర్వాతి చరణాలు ఇంగ్లీష్‌లో ఉండడం ద్వారా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. ఇది ఫ్యాన్స్‌కు కొత్తగా కనిపించడం మరియు ఎన్టీఆర్ స్టామినాని హైలైట్ చేయడం వల్ల ఈ వీడియో వేగంగా వైరల్ అయ్యింది. ఎన్టీఆర్ అభిమానులు మాత్రమే కాక, సామాన్య ప్రేక్షకులు సైతం దీనిపై సానుకూలంగా స్పందిస్తున్నారు. ఈ ఇంగ్లీష్ వెర్షన్ మోడరన్ ఫ్యూజన్‌గా ఉండి, విదేశీయులు కూడా భారతీయ పాటలను ఇష్టపడుతున్నారనే విషయం తెలియజేస్తోంది. తమ భాషలో భారతీయ పాటలను పునర్నిర్మించడంలో క్రియేటివిటీ చూపుతున్నారు.

## 'రీల్' గెటప్‌లో అబ్బవరం



కిరణ్ అబ్బవరం.. ఈ యంగ్ హీరోకు టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తన నేచురల్ యాక్టింగ్ తో ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. రాజావారు రాణిగారు మూవీతో హీరోగా పరిచయమైన ఆయన.. ఎస్ ఆర్ కళ్యాణ మండపం, సమ్మతమే వంటి పలు చిత్రాలతో తెలుగు ఆడియన్స్‌ను మెప్పించారు. మంచి హిట్స్ అందుకున్నారు. ఇప్పుడు 'క' సినిమాతో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. తన ఫస్ట్ పాన్ ఇండియా మూవీతో దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు కిరణ్ అబ్బవరం. 1970 స్ బ్యాక్ డ్రాప్, ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం నేపథ్యంతో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా రూపొందిన ఆ సినిమాతో అక్టోబర్ 31వ తేదీన థియేటర్లలోకి రానున్నారు. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ ద్వారా సినిమాపై ఓ రేంజ్ లో పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. కిరణ్ అబ్బవరం కచ్చితంగా హిట్ కొడతారని అంతా ఫిక్స్ అయిపోయారు. సినిమాలో వాసుదేవ్ రోల్ లో కిరణ్ అబ్బవరం కనిపించనున్నారని ఇప్పటికే మేకర్స్ పలుమార్లు తెలిపారు. పోస్ట్ మ్యాన్ గా కనిపించనున్నారని క్లారిటీ ఇచ్చారు. రీసెంట్ గా మేకర్స్ విడుదల చేసిన ట్రైలర్‌తో అది క్లియర్‌గా అర్థమైంది. అయితే మేకర్స్ నేడు ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేశారు. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న వేళ.. జెట్ స్పీడ్ లో ప్రమోట్ చేస్తున్న మూవీ టీమ్ హైదరాబాద్‌లో విలేకర్లతో చిట్ చాట్ ఏర్పాటు చేసింది.

విశ్వంవాయిస్ తెలుగుదినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- కెరీర్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- క్రీడా వాయిస్
- హెల్త్ వాయిస్
- కిడ్స్ వాయిస్
- కిసాన్ వాయిస్
- సక్సెస్ వాయిస్
- తీర్పు వాయిస్
- వనిత వాయిస్
- విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com